నవతెలంగాణ
వరంగల్
గురువారం జనవరి 30, 2025

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ బుధవారం విడుదలైంది. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్‌రెడ్డి (కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తంరెడ్డి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. కాగా నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3 కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13,పోలింగ్ ఫిబ్రవరి 27, (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉందని షెడ్యూల్ ఖరారు చేసారు.

ఏనుమాముల మార్కెట్ చైర్ పర్సన్‌గా ఎర్ర ప్రియాంక

నవతెలంగాణ-కాశీబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీ చైర్ పర్సన్‌గా ఎర్ర ప్రియాంక నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్‌గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్‌గా బండి జనార్ధన్, పాలకవర్గ సభ్యులుగా గాదరబోయిన రాజు, దనేకుల రాంబాబు, చల్ల వాసుదేవారెడ్డి, గౌడుగు బిక్షపతి, భనవత్ నరసింహనాయక్, ఆకుల రుద్రప్రసాద్, బొడ్డు ప్రదీప్‌కుమార్, కత్తి సంపత్, మహమ్మద్ సబేరా, అచ్చ నాగరాజు, దుగ్యాల గోపాలరావు, గజ్జల శ్యాంసుందర్‌లను నియమించింది. వీరితో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులుగా జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, ఖిలా వరంగల్ పిఏసిఎస్ చైర్మన్, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ లు కొనసాగుతారు. గత వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం 2023, ఆగస్టు16తో ముగిసింది. అప్పటి నుండి ప్రభుత్వం నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ చైర్‌పర్సన్ పదవి ఎస్సీ మహిళ రిజర్వ్ కావడంతో ఆశావాదులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో ప్రభుత్వం అందరితో చర్చించి ఎర్ర ప్రియాంకను చైర్‌పర్సన్‌గా నియమించడంతో ఏడాదిన్నరగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగుతుంది.





బాల వికాస సేవలు అభినందనీయం

-ఎంపీ డాక్టర్ కడియం కావ్య

మహిళలను చైతన్యమంతులను చేయడంలో ముందువరుసలో బాల వికాస

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళలను చైతన్యమంతులను చేయడంలో బాలవికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులు కృషి చేయడం అభినందనీయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఫాతిమానగర్ బాలవికాస కేంద్రంలో బుధవారం నిర్వహించిన బాలవికాస రాష్ట్రస్థాయి మహిళాసభకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ఎంపీ కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాలవికాస కేంద్రం మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతుందని,ఎక్కడైతే మహిళలు చైతన్యవంతులుగా ఉంటారో అక్కడే అభివృద్ధి ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారత అనేది విద్య, ఆర్థిక స్థితిగతి పైన ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసారు. మనం ఎంత పెదరికంలో ఉన్నా చదువు ఒక్కటే మనల్ని ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించిన పలువురు మహిళలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవికాస అధ్యక్షులు మర్రి రెడ్డి, జనవికాస మెంబర్ హరీశ్, బాల వికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి, సీఎస్ఆర్పీ డైరెక్టర్ రాహుల్, సునీత,రిసోర్స్ పర్సన్ సుధీర్ మహిళ లీడర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మెగా టెక్స్టైల్ పార్కు పనులపై సమీక్ష


నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుపై బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖాధికారి అనూజ్ అగర్వాల్‌తో కలిసి కలెక్టర్ డాక్టర్ సత్యశారద సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఏకోటెక్ వైస్ ప్రెసిడెంట్ కే.ఎస్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ సేకరణ వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని, స్కూల్స్‌లో గాని కాలేజీలో గాని పబ్లిక్ ఎక్కువగా ఉండే ముఖ్య కూడళ్లలో ఎక్కడైనా వన్ టైం యూజ్ ప్లాస్టిక్ సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని విన్నవించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌కి బస్సు సౌకర్యం కల్పించాల్సిందిగా విన్నవించగా అందుకు కలెక్టర్ జి.ఎం.ఆర్.టి.సికి ప్రతిపాదనలు పెట్టండి అని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలలో ప్లాస్టిక్ స్టోరేజ్ కి ప్లాస్టిక్ డస్ట్ బిన్ కోకోకోలా బాటిల్స్ డిజైన్ లో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసినట్లయితే అందులో ప్లాస్టిక్ సేకరించడం ఈజీగా ఉంటుందని సంబంధిత అధికారులను ఆదేశించడం అయినది ఈ ప్రక్రియ అంతయు త్వరగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలో డైరీ ఫార్మ్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని డిఆర్డిఓ పిడి కౌసల్యాదేవికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మి సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్

నవతెలంగాణ-వరంగల్



వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా అధికారి డాక్టర్ ప్రకాష్ అన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ.యూనిట్)ను వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. వరంగల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. ఐ. ప్రకాశ్. ఎం.జీ.ఎం.లో వ్యాధి నిరోధక టీకాలు నిల్వ చేసే కోల్డ్ చైన్ సిస్టంను రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్.ఐ.ప్రకాష్ మాట్లాడుతూ ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉందని ఇలాంటి సమయంలో బయట తిరుగడం మంచిది కాదని తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్ ,ఏఎన్ఎం. లక్ష్మీబాయి ,రామ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉమ్మడి ప్రవేశాల దరఖాస్తులు చేసుకోండి

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ పి అపర్ణ

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణలోని అన్ని గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను అడ్మిషన్లు కోసం చివరి తేదీ ఫిబ్రవరి 1వరకు వుందని, 4,5,6,7,8తరగతి చదువుతున్న విద్యార్థులు 5,6,7,8,9 తరగతి ప్రవేశానికై అర్హులని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ అపర్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన బోధన పోషకాహారంతో కూడిన సంపూర్ణ భోజనం, ఉచితంగా స్కూల్ యూనిఫామ్ స్పోర్ట్స్ డ్రెస్, టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ తో పాటు ప్రతినెలా కాస్మెటిక్ చార్జెస్ కూడా అందిస్తామన్నారు. 24 గంటలు వైద్య సేవల కోసం స్టాఫ్ నర్స్ సేవలు అందుబాటులో ఉంటాయని, ఆటల కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వివరాల కొరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సంప్రదించాలని సూచించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి..

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఆరుగురు ఎన్నిక

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి వేదికగా నాలుగు రోజుల పాటు జరిగిన సీపీఐ(ఎం(రాష్ట్ర మహాసభలు మంగళవారంతో ముగిసిన విషయం తెలిసిందే. ముగింపు రోజున పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మహాసభలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఇందులో మొదటిసారిగా గాదె ప్రభాకర్‌రెడ్డి, బందుసాయిలు, బీరెడ్డి సాంబశివ, రెండోసారి సాదుల శ్రీనివాస్, సీహెచ్ రంగయ్య, మోకు కనకారెడ్డి ఎన్నికయ్యారు.

సాదుల శ్రీనివాస్ ప్రస్థానం



1980లో సీపీఐ(ఎం) చేరిక
1979లో పదో తరగతిలో ప్రభుత్వ హైస్కూల్ జూనియర్ కళాశాల జాయింట్ సెక్రటరీగా ఎన్నిక
1982లో విద్యార్థి సంఘ ఎన్నికల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల చైర్మన్‌గా ఎన్నిక
1982 ఖమ్మం ఎస్ఆర్ బిజీఎన్ఆర్‌లో డిగ్రీ చేస్తూ ఎస్ఎఫ్ఐ కార్యక్రమాలు కళాశాల వైస్ చైర్మన్‌కి పోటీ
1985 హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్ఏ పొలిటికల్ సైన్స్ చేస్తూ విద్యార్థి ఉద్యమాలు
1987లో కాకతీయ లా కాలేజీలో చేరిక
1987లో మానుకోట సర్పంచ్‌గా పోటీ
1993లో కెవీపీఎస్ ఆవిర్భావం సందర్భంగా డివిజన్ కార్యదర్శిగా
1995లో మానుకోట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నిక
1993 నుండి 2014వరకు సీపీఐ(ఎం) మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శిగా
2016 నుండి సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా
2019నుండి సీపీఐ(కం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా
మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా పనిచేసిన 1995-2000 కాలంలో పట్టణంలో విద్యుత్తు అంతర్గత రహదారులు, తాగునీటి ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు కల్పన కోసం తీవ్రంగా కషి చేశారు. శివాను కాలనీలో పేదల గుడిసెలకు ఇంటి నెంబర్‌లు ఇప్పించారు. జిల్లా కేంద్రంలో 6వేల గుడిసెలు వేయించి, వాటికి ఇంటి నెంబర్లు, పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించారు.

గాదె ప్రభాకర్‌రెడ్డి ప్రస్థానం



సీపీఎం పార్టీలో 1980లో పార్టీ సభ్యులుగా చేరారు. 1986 నుంచి 1991వరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వివిధ హోదాల్లో కొనసాగి, విద్యార్థి ఉద్యమాల నుంచి రిలీవ్ అయ్యారు. 1988లో జిల్లా కమిటీ సభ్యులుగా ఉంటూ పూర్తికాలం కార్యకర్తగా ఉన్నారు. 1993 నుంచి 2000వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా, వరంగల్ నగర కమిటీలో 2000వరకు నగర యువజన సంఘం అధ్యక్షులుగా, జిల్లా కేంద్రానికి 2004 నుంచి 2020వరకు సీఐటీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా కొనసాగారు. హనుమకొండ జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా, హనుమకొండ జిల్లా ఏర్పడిన తరువాత 2021-22వరకు సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా, ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా చేసిన తర్వాత సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా కొనసాగుతూ 2024 డిసెంబర్లో జరిగిన జిల్లా మహసభలో హన్మకొండ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

సీహెచ్ రంగయ్య ప్రస్థానం



విద్యార్థి, యువజన మున్సిపల్ కార్మిక సంఘంలో జిల్లా కార్యదర్శిగా అనేక ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారు. వ్యవసాయ కార్మిక ఉద్యమం, యువజన ఉద్యమాల్లో బాధ్యత తీసుకొని అనేక ఉద్యమాలు నిర్వహించారు. సీపీఐ (ఎం) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశాను. 35ఏళ్లుగా సీపీఐ(ఎం)లో 35ఏండ్లుగా కొనసాగుతున్నారు. రంగయ్య రాష్ట్ర కమిటీ సభ్యులుగా రెండవసారి ఎన్నికయ్యారు.

బందు సాయిలు ప్రస్థానం



2003లో సీపీఐ(ఎం) పార్టీలో చేరిక
2004లో తొర్రూర్ ఏరియా ఆర్గనైజర్‌గా బాధ్యతలు
2004లో భూపాలపల్లి సింగరేణి ట్రేడ్ యూనియన్‌గా బాధ్యతలు
2006లో భూపాలపల్లిలో ట్రేడ్ యూనియన్ సిఐటియు కార్యాలయం ఏర్పాటు
2008లో సింగరేణి ఎంప్లాయిస్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు
2010లో సిఐటియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక
2011లో ఉమ్మడి వరంగల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గా ఎన్నిక
2018లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్‌గా ఎన్నిక
2021లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక
2024లో జిల్లా కార్యదర్శిగా రెండవసారి ఎన్నిక

మోకు కనకారెడ్డి ప్రస్థానం



విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితుడై 33ఏండ్లుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ అనేక ప్రజా ఉద్యమాలు నడిపి విజయాలు సాధించారు. జిల్లాలో ఇండ్ల స్థలాల పోరాటం, సాగునీటి పోరాటం, రైతాంగ ఉద్యమాలు దళితులపై దాడులు గిరిజన సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అహర్నిశలు అలుపెరిగిన పోరాటాలు నిర్వహించారు. జనగామ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, పరిశ్రమ నెలకొల్పి నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రజా ఐక్య ఉద్యమాలను నిర్మించారు. కనకారెడ్డి రెండోసారి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

బీరెడ్డి సాంబశివ ప్రస్థానం



1998లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకొని
2002-2004 వరకు గోవిందరావు పేట మండల కార్యదర్శి గా
2004-2007 వరకు ములుగు డివిజన్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి గా
2007-2012 ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శిగా
2012-2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాధ్యక్షుడిగా
2014-2017 మొట్టమొదటి తెలంగాణ ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా,
2017-2018 ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడిగా
2019-2021 డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసాడు.
2021-2024 వరకు సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా
2024 ఏటూరునాగారంలో జరిగిన జిల్లా మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రూ.65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-వరంగల్



బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు కౌన్సిల్ సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కౌన్సిల్ సమావేశం 23ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివద్ధి పనులకు ఆమోదం తెలిపారు. అనంతరం వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. బల్దియా పరిధిలోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ, రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల వరాల జల్లు కురిపించారని అన్నారు. రూ. 6100 కోట్ల మంజూరు చేశారు. బల్దియాలో గతంలో పెండింగ్లో ఉన్న అభివద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ. 187 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎస్.టి.పి అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయుటకు రూ. 4100 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు.


ఉత్తర తెలంగాణలో వ్యాపార వాణిజ్య కేంద్రంగా బాసిల్లుతున్న వరంగల్ మహానగరం నుండి విమాన రవాణా సేవల పునరుద్ధరణకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూసేకరణ కోసం రూ.205కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయం అన్నారు. నగరంలోని 66 డివిజన్ లలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డివిజన్లలో అత్యవసర అభివద్ధి పనుల నిమిత్తం ప్రతి డివిజన్‌కు రూ.30 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. న్యూఢిల్లీలో గత నవంబర్ 23వ తేదీన జరిగిన 16వ ఆర్థిక సంఘం సమా వేశానికి హాజరై నగ రానికి వరద నీటి కాలువలు భూగర్భ, సరస్సులు నీటి వనరుల పునరుద్ధరణ, నీటి సరఫరా వంటి సమగ్ర అభివృద్ధికి అదనంగా రూ.5వేల కోట్లు, బయోమైనింగ్ ప్లాంట్లను స్థాపించుటకు రూ.50 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ఫండ్ కింద రూ. 100 కోట్ల మంజూరు చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ అజాం జాహిమిల్ భవన నిర్మాణ అంశంపై తీసుకున్న చర్యలపై అధికారు లు వివరణ ఇవ్వాలని కోరగా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరణ ఇస్తూ అక్రమ నిర్మాణం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని, భవన నిర్మాణ అనుమతులను రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయగా వారు కోర్టుకు ఆశ్రయించగా, ప్రస్తుతం ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందన్నారు.

వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలక తీతంగా అన్ని డివిజన్లకు డివిజన్‌కు రూ.30 లక్షలు కేటాయించడం వల్ల అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. ప్రతి డివిజన్‌కు మరో రూ.30లక్షలు చొప్పున, ప్రతి మూడు నెలలకోసారి ప్రతి డివిజన్‌కు అత్యవసర పనుల నిమిత్తం రూ.5లక్షలు కేటాయించాలని ఆయన కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో తన నియోజకవర్గానికి సంబంధించిన 31గ్రామాలు విలీన మైనందున ఆయా గ్రామాల నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకుగాను కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు. పలువురు కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించిన అనధికారిక నిర్మాణాలు, దోమల నివారణ వీధి దీపాలు సరిగా వెలగక పోవడం కుక్కల బెడద తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదే శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం తదితరులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమంపై దృష్టి సారించాలి

మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ

నవతెలంగాణ-చెన్నారావుపేట



విద్యార్థి దశ నుండే జంతు సంక్షేమంపై దృష్టి సారించాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు.బుధవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ అధ్యక్షతన జంతు సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతు సంక్షేమ పక్షోత్సవాలు భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 14నుంచి జనవరి 31వరకు జరుపు కుంటారన్నారు. జంతువులు కూడా సాటి జీవులతో సమానమని, వన్య ప్రాణి,జంతు సంరక్షణ చట్టాల పైన విద్యార్థులు అవగాహనను పెంపొందించుకొని వాటి సంక్షేమం కొరకు కృషి చేయాలని తెలిపారు. పెంపుడు జంతువుల ఆరోగ్యం, ఆహారం పైన విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తగిన అవగాహనను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఎంపిడిఓ నల్ల శ్రీవాణి,మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మంజీలాల్, గ్రామ పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ రాధిక, పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు, గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, సునీత,శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి,జి. సుందర్, కె. మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగరాజును కలిసిన మార్కెట్ కమిటీ నూతన చైర్మన్

నవతెలంగాణ-కాశీబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా నియామితులైన ఎర్ర ప్రియాంక-పులి అనిల్ దంపతులు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రియాంక దంపతులు ఎమ్మెల్యే నాగరాజుకు బుక్స్, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మార్కెట్ చైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంక అనిల్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ నూతన డైరెక్టర్

నవతెలంగాణ-గీసుగొండ

నూతనంగా ఎన్నికైన మార్కెట్ డైరెక్టర్ గీసుకొండ మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకుల రుద్రప్రసాద్ బుధవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి డైరెక్టర్ పదవి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి డైరెక్టర్ రుద్రప్రసాద్‌కు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ , మండల రైతు సంఘం అధ్యక్షులు చెరుపల్లి సాంబరెడ్డి, గోదాసి చిన్న, మూడు నరసింహ,జగదీష్,జన్ను రమేష్, జన్నారపు నాగరాజు,చంద్రయ్యపల్లి మాజీ ఉప సర్పంచ్ మారడోజ వేణు, యాదండ్ల ఐలయ్య, యూత్ నాయకులు కొమ్ముల వినయ్, నాగారం శివ నాయకులు పాల్గొన్నారు.

బావిలో దూకి మహిళా ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-చెన్నారావుపేట

భూ తగాతలతో బావిలో దూకి ఆత్మహత్య యత్నం చేసుకున్న ఘటన మండల కేంద్రంలో బుధవారం పాతపోచమ్మ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇదే గ్రామానికి చెందిన అజ్మీర మంగమ్మ తన భర్త రాందస్‌కు తన అన్నదమ్ములతో గత కొంతకాలంగా భూ వివాదాలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపానికి గురైన మంగమ్మ భూ వివాదానికి సమీపంలో వున్న బావిలో దూకింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి పోలీసులు,ఫైర్ సిబ్బంది చేరుకొని మంగమ్మని సురక్షితంగా రక్షించి ఆసుపత్రికి తరలించారు.

ఫిబ్రవరి 2న బిసి యుద్ధభేరి బహిరంగ సభ

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఫిబ్రవరి 2వ తేదీన బీసీల యుద్ధభేరిసభ జరుగుతుందని, ఈ సభను విజయవంతం చేయాలని అఖిలభారత పద్మశాలి సంఘం పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం పిలుపునిచ్చారు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో జరిగిన పద్మశాలి ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పద్మశాలి కులం తరుపున భారీ జనసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భారతదేశం, తెలంగాణలో కుల ఆధారిత సమాజం ఉందని, సామాజిక సమీకరణతోనే బీసీలకు రాజ్యాధికారం దక్కు తుందని ఈగ మల్లేశం తెలిపారు. . ఫిబ్రవరి 2న హను మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభకు బీసీలు తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో పద్మ శాలి సంఘం రాష్ట్ర నాయ కులు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని వరంగల్ కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో బుధవారం ఫిబ్రవరి 2న హనుమకొండలో జరిగే బీసీ యుద్ధభేరి సభసన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఓసిలందరూ ఒకటేనన్నారు. అనంతరం వరంగల్ యుద్ధభేరి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మాజీ ఎంపీపీలు అశోక్ ముఖర్జీ, సంఘ సంపత్, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, నాయకులు సురేందర్, ప్రకాష్, రమేష్, పృథ్వీరాజ్, పద్మలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మనందరి బాధ్యత

- **హనుమకొండ డీటీసీ పుప్పాల శ్రీనివాస్**

నవతెలంగాణ-హసన్‌పర్తి



రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం వరంగల్ కిట్స్ ఆడిటోరియంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదాలు, మరణాలను తగ్గించడానికి ముఖ్యంగా యువతరోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద బాధితులకు ప్రాథమిక ప్రథమ చికిత్సపై వర్క్‌షాప్‌తో సహా ఇంటరాక్టివ్ సెషన్‌లు, రహదారి భద్రత ప్రాముఖ్యతను ఆకర్షణీయంగా తెలియజేయడానికి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు చిన్న స్కిట్‌లు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.అశోక్‌రెడ్డి, సీతారెడ్డి,ఏఎంవిఐ శ్రావ్య, ప్రొఫెసర్ ఎం.శ్రీలత, డాక్టర్ సిహెచ్.సతీష్‌చంద్ర, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఎన్‌ఎస్‌ఎస్ క్లబ్ స్టూడెంట్ హెడ్ గుజ్జునూరి మనోహర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల విడుదల నిర్ణయం పట్ల హర్షం

నవతెలంగాణ-కమలాపూర్



దళితబంధు రెండో విడత నిధుల విడుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం బుధవారం చేశారు. అనంతరం దళితబంధు నిధులు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బస్టాండ్ కూడలిలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళితనాయకులు మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, కొత్తూరు ఇంద్రసేనా, మాట్ల కుమారస్వామి, మాట్ల సురేందర్, పుల్ల రాజేందర్, కొయ్యాడ లక్ష్మణ్, పుల్ల కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నామినికి బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలోని కేడిసిసి బ్యాంక్ నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి రు.2 లక్షల బీమా చెక్కును చింతలపల్లికి చెందిన పాలసీదారు నామినీ హెంగె పద్మ బ్యాంక్ డైరెక్టర్ విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్‌గౌడ్, బ్యాంక్ మేనేజర్ మంద స్రవంతి తో కలిసి అందించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం మరణించిన చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్, కేడిసిసి బ్యాంకులో ఖాతాదారుడుగా ఉండి, ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చేసి ఉన్నందున, ఖాతాదారుడు మరణించడం వలన అతని భార్య అయిన నామినిగా ఉన్నందున హింగే పద్మకి రూ.2 లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మోడం ప్రవీణ్, బ్యాంక్ అధికారులు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

పక్షుల వేటగాళ్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలోని మొగుళ్ళ చెరువులో పక్షులను వేటాడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం జిల్లా అటవీ శాఖ అధికారికి ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షులు ఇందారం నాగేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైల్డ్‌లైఫ్ బృందం పత్తిపాక మొగుళ్ళ చెరువును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిపాకలోని మొగుళ్ళ చెరువులో ఈనెల 27న కొంత మంది వ్యక్తులు విషగుళికలు చల్లి పక్షులను వేటాడారని వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ కార్యదర్శి చెలుపూరి శ్యామసుందర్ శర్మ, జాయింట్ సెక్రటరీ పిట్టల రవిబాబు, సభ్యులు మారెపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు చేయండి ధీమాగా జీవించండి

నవతెలంగాణ-ఆత్మకూరు



పొదుపు చేయండి ధీమాగా ఉండండి అని చేయూత పురుషుల పరస్పర సహకార సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్ పిలుపునిచ్చారు. హౌజుబు జుర్గులో బుధవారం నిర్వహించిన చేయూత పురుషుల పొదుపు సంఘం ద్వితీయ వార్షిక మహాసభలో వ్యవస్థాపకులు రవీందర్ మాట్లాడుతూ అప్పు తీసుకున్న సభ్యులు సక్రమంగా తన అప్పును పొదుపును ప్రతినెల సక్రమంగా చెల్లించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సీఐ ఆర్.సంతోష్ మాట్లాడుతూ 600 మందితో సంఘం ఏర్పాటు చేసి దాదాపు రూ.45లక్షలతో జమానతు లేకుండా సభ్యులకు అప్పులు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సంఘ అధ్యక్షులకు పాలకవర్గానికి సభ్యులకు అభినందించారు.

ఈ కార్యక్రమంలో నేరేడుపల్లి సంఘ అధ్యక్షులు ప్రభాకర్, పూర్ణచందర్, బొడిగ రాంబాబు, సయ్యద్ మౌల, సయ్యద్ కరీం,సయ్యద్ మౌ లా, గుండెబోయిన రాజు, నీలం కుమార్, షేక్ హుస్సేన్, దుప్పటి శంకర్, షేక్ అఫ్జల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం జరిగేలా చూడాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



బీసీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మత్స్య పారిశ్రామికుల సమస్యలను పరిష్కరించాలని గోడపత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఫిబ్రవరి 2న జరగబోయే బీసీగర్జనకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలన్నీ మద్దతు ఇస్తున్నాయన్నారు. బీసీల సమస్యలకు తగిన న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి మత్స్య కార్మికులు బీసీ గర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని మత్స్యసహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-కమలాపూర్

యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద యూత్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర సహాయ మంత్రి బండిసంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొండపాక మనేష్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్ముల శ్రీకాంత్, అసెంబ్లీ కార్యదర్శి పైసా శరత్, వైస్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్ కుమార్,కుమ్మరి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులు పాక అనిల్, పుల్ల వెంకటేష్, గాలిబ్ నవీన్, మిల్కూరి అరవింద్, ఆసిఫ్, మొగిలిచెర్ల శ్రీనివాస్, ఎం.నాగరాజు, సత్యపాల్, సంపత్, అకినపెల్లి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఫాతిమానగర్‌లో బాల వికాస రాష్ట్రస్థాయి మహిళా మహాసభకు ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కడియం కావ్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలవికాస సంస్థ ద్వారా చాలా మంది మహిళలు స్వయం ప్రాతిపదికన జీవిస్తున్నారని, మహిళల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు మహాలక్ష్మి పథకం, ఇందిరా మహిళశక్తి క్యాంటిన్‌లు, మహిళా సాధికారత, కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో పాలన అధికారులలో మహిళలే అధికంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవికాస అధ్యక్షులు లూర్దుమర్రి రెడ్డి, జనవికాస మెంబర్ హరీశ్, బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి, సిఎస్ఆర్‌బి డైరెక్టర్ రాహుల్, పిడిటిసి డైరెక్టర్ సునీత, ఎన్ఐఆర్‌డి రిసోర్స్ పర్సన్ సుధీర్, మహిళ లీడర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకనే రోడ్డు ప్రమాదాలు

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**

నవతెలంగాణ-సుబేదారి



పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లోపంతోనే తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సమావేశా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగంకన్నా ప్రాణంమిన్న అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని, తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యమైన తప్పి దాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు నివారించేందుకు గాను నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, ట్రాన్స్పోర్ట్, వరంగల్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఈ నెల 17 నుండి 31 జనవరి వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహింపబడుతున్నాయని కలెక్టర్ తెలిపారు.హెల్మెట్ ధరించడం, సేవించి వాహనాలు నడపడం, కారు సీటుబెల్ట్ ధరించడం, భారీవాహనాలు నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు పార్కింగ్ చేయడం తదితర తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని అన్నారు. ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా యువ వాలంటీర్లను నియమించి ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించు ప్రమాదాలను నివారించేందు కు, అత్యవసర పరిస్థితిలో యువ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

అంతకు ముందు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి అదాలత్ వరకు నిర్వహించే అవగాహన ర్యాలీని ప్రారంభించారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా పరిధిలోని గ్రామీణ వాలంటీర్లకు. స్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు దోహదపడగలరని అభిలాషించారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ ముప్పాల శ్రీనివాస్, ఏపీడి సుధీర్, జిల్లాట్రెజరీ అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్, సీఐ సీతారెడ్డి, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఆకలపల్లి మధు, జేడీఎం శ్రీనివాస్, ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారుల జిల్లా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నయీంనగర్



ఫిబ్రవరి 6న జరిగే మత్స్య కారుల జిల్లా సదస్సు పోస్టర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి బుధవారం బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ టిఎంకేఎంకేఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6న జరిగే జిల్లా సదస్సుకు ఎమ్మెల్యే నాయినిరాజేందర్‌రెడ్డి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు కొప్పుపద్మ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బస మల్లేశం, డోలి రాజలింగం, డాక్టర్ గుండాల మదన్ కుమార్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. మత్స్య మహిళలకు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అలా కాకుండా దేశ వ్యాప్తంగా ఒకే విధానం ఉండాలన్నారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో జరుగు సదస్సుకు జిల్లా నలుమూలల నుండి పెద్దఎత్తున మత్స్యకారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సు జయప్రదానికి మత్స్యకార పెద్దలు, శ్రేయోభిలాషులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జునాగరి దుర్గయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు నీలం భానుచందర్, మౌటం పవన్ కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి సమ్మయ్య, ఎన్ . రాజయ్య, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వంశీకృష్ణ పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-హసన్‌పర్తి



గుజరాత్ లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన ఇండియన్ కోస్ట్‌గార్డ్ సైనికుడికి ఆకుల వంశీకృష్ణకు నేవి అధికారులు బుధవారం సాయంత్రం అధికారిక లాంఛనాలతోఅంత్యక్రియలు నిర్వహించారు.తొలుత వంశీకృష్ణ మృతదేహన్ని నేవిసిబ్బంది అమర్ రహేగా అంటూ జాతీయ పతాకాన్ని చేబూని హసన్ పర్తిలో ఊరేగించారు. ఈ సమాచారంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వంశీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 66వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నేవీ అధికారులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులతో పాటు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి మృతదేహనికి తరలివచ్చి పార్థివదేహనికి నివాళులు అర్పించారు.

టాటా ఏసీ లో కూలీలు ప్రయాణం చేయవద్దు

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ

నవతెలంగాణ-కమలాపూర్



టాటా ఏసీ లో కూలీలు ప్రయాణం చేయవద్దని సిఐ హరికృష్ణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించా రు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ టాటాఏసీల్లో కూలీలు ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాల బారిన పడి కుటుంబాలు వీధినపడే అవకాశాలు ఉన్నాయన్నారు. గూడూరు అంబాల ప్రధాన రహదారిపై మంగళవారం కూలీలను తీసుకువెళుతున్న టాటా ఏసీ బస్సును ఢీ కొట్టిన సంఘటన వల్ల అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని వారికి గుర్తుచేశారు. గూడ్స్ వెహికల్ లలో ప్రయాణం చేయవద్దని ప్రయాణికులు ప్రయాణించే వాహనాలలోనే ప్రయాణం చేయాలని కూలీలకు తెలిపారు. కూలీలను తీసుకపోతున్న టాటా ఏసీ డ్రైవర్ల కూలీలను గూడ్స్ వాహనాలలో తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమణారెడ్డి, భాస్కర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తొక్కిసలాట ఘటన పట్ల మంత్రి దిగ్భ్రాంతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రయాగ్ రాజ్ లోని మహాకుంభ మేళాలో బుధవారం మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన పట్ల మంత్రి సురేఖ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు, మరికొందరు గాయాలపాలు కావడం పట్ల మంత్రి సురేఖ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు.

యూజీసీ తీసుకువచ్చిన నిబంధనలను ఎత్తి వేయాలి

- **యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందాం**
- **ఎస్ఎఫ్ఐ జిల్లాప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యూజీసీ తీసుకొచ్చిన నూతన ముసాయిదా మార్గదర్శకాలకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయలను కాపాడుకుందాం అనే కరపత్రాన్ని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ విద్యార్థులతో కలసి కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు బుధవారం విడుదల చేశారు ఎస్ఎఫ్ఐ అనంతరం యూనివర్సిటీలో ప్రొఫెసర్లకు లెక్చలర్లకు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యాలయాలు కళాశాలలో ఉపాధ్యాయులు అకాడమిక్ సిబ్బంది నియామకాలు, ప్రమోషన్స్ కోసం కనీస అర్హతలు ఉన్నత విద్యలో ప్రమాణాలు నిర్వహణ పేరుతో యుజిసి ముసాయిదా మార్గదర్శకత్వం జనవరి 6న డ్రాఫ్ట్ విడుదల చేశారు అయితే భారతదేశ ఉన్నత విద్యా రంగంలో ప్రమాదకర మైనదిగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయి ఆర్ఎస్ఎస్ హిందుత్వ భావజాలం గల వ్యక్తులను విశ్వవిద్యాలయ కేంద్రాలుగా ప్రొఫెసర్లు వైస్‌ఛాన్స్‌లర్లుగా నియమించే విధంగా విద్యను మరింత కేంద్రీకరణ కార్పొరేటీకరణ చేసే దిశగా బీజేపీ పూనుకుందన్నారు. నూతన విద్యా విధానం 2020లో భాగంగానే ఈ ముసాయిదా తీసుకువచ్చారని ఇది విద్యారంగంపై రాష్ట్రాలకు ఉన్న అధికారాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ భారత రాజ్యాంగ మౌలిక సూత్రమైన ఫెడరలిజానికే ముప్పు తెచ్చే విధంగా ఉందని విమర్శించారు. ఈ ముసాయిదాతో స్వయం ప్రతిపత్తిగా అధ్యయన కేంద్రాలుగా ఉండాల్సిన విశ్వవిద్యాలయాలు ఆర్ఎస్ఎస్ భావజాల వ్యాప్తి క్యాంపుల్‌గా మారుతాయన్నారు ఉన్నతవిద్యలో ఇంతటి విషభావజాలాన్ని నింపేయుజిసి ముసాయిదాను విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, యూనివర్సిటీ అధ్యక్షులు సాయికిరణ్, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్అఖిల్ మంగీలాల్ సాయి, ప్రవీణ్ పృథ్వీ, రత్నం, వేణు, రాజ్‌కుమార్, సందీప్, పృథ్వీ, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నయీంనగర్



మున్సిపాలిటీల్లో విధులు నిర్వర్తించే కార్మికుల్లోని అర్హులైన వారిని డ్రైవర్లుగా, జవాన్‌లుగా గుర్తించి ఖమ్మం, కరీంనగర్ మున్సిపాలిటీల్లో చెల్లిస్తున్న వేతనాలను వరంగల్ జీడబ్ల్యుఎంసీలో అమలు చేయాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బరుపట్ల మహేష్, టీ.ఉప్పలయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ మండల కమిటీ సమావేశం ఇమ్మడి విద్యాసాగర్ అధ్యక్షతన రాంనగర్ లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించగా మహేష్,ఉప్పలయ్యలు మాట్లాడుతూ వరంగల్ నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాల్లో 452 మంది కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ.16,600లు, డ్రైవర్లకి డ్రైవర్ కేటగిరి కింద ఔట్సోర్సింగ్, పీహెచ్ వర్కర్ల నుండి డ్రైవర్లుగా తీసుకున్న వారికి డ్రైవర్ కేటగిరీ కింద వేతనాలు పెంచుతామనే డిమాండ్‌లను కౌన్సిల్ సమావేశంలో ఆమోదించడానికి సహకరించిన జిల్లామంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్.నాగరాజు, మేయర్, కమిషనర్, సీఎంహెచ్‌ఓలకు సీఐటీయూ కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. హార్టికల్చర్, స్వచ్ఛ ఆటో, మలేరియా, ఎలక్ట్రికల్ వర్కర్స్, ఫిల్టర్ బెడ్ కార్మికులకు కూడా రూ.16,600లు వేతనం అమలు కోసం పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో మండల కార్యదర్శి యాస బాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక అనిల్, జిల్లా కమిటీ సభ్యురాలు మౌనిక, జిల్లా కమిటీ సభ్యులు మంద సువర్ణ, సునీత, మంద చిన్ని, జీవన్ పాల్గొన్నారు.

ఎన్ఐటీలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

స్కాలర్స్ ప్రీమియర్ లీగ్ 2025 , పరిశోధక విద్యార్థుల అంతర్గత క్రికెట్ క్రీడోత్సవాలను బుధవారం నేషనల్ ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పరిశోధక విద్యార్థులు , స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్, ఎన్ఐటి వరంగల్ సంయుక్తంగా నిర్వహిస్తు న్నారు. ఇన్స్టిట్యూట్ పరిశోధక విద్యార్థులు ఎస్ఏసితో కలిసి గత 13 సంవత్సరాలుగా స్కాలర్స్ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తుండటం చాలా ఆనందంగా ఉంది అన్నారు. అందరూ స్టే ఫిట్ స్టేహెల్తీ అనే నినాదాన్ని పాటించి శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ క్రీడలకు సమన్వయకర్తలుగా పరిశోధక విద్యార్థులు బాలాజీ చౌహాన్ , హరి ప్రసాద్, కిషోర్ బాబు, ఓలివ్ గణేశ్ గుగ్లోత్ , భారత్ వ్యవహరిస్తుండగా డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, ప్రొఫెసర్ పి. రవికుమార్, ఎస్ఎసి అధికారులు ప్రొఫెసర్ ఎం.హీరాలాల్, డాక్టర్ పి.ప్రశాంత్, డాక్టర్ డి.హరి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొప్పులకు చెందిన గోలి నారాయణ రెడ్డి, కొమరాజు సుధాకర్ ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి వా రి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్ర గాఢ సానుభూతి తెలిపారు.

జర్నలిస్టుల ఇళ్లస్థలాల పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులకు ఇచ్చే ఇళ్ల స్థలాల విషయంలో చిత్తశుద్ధితో ఉన్నామని ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం టీయూడబ్ల్యుజే (హెచ్143), హనమకొండ జిల్లా కార్యవర్గం ఎమ్మెల్యేలను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేలు మాట్లాడుతు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో, ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో వరంగల్ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశామని, సుప్రీంకోర్టు తీర్పుతోఒక్కసారిగా ప్రక్రియ నిలిచిపోయిందని వాపోయారు. సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ మరో రూపంలోజర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎమ్మెల్యేలను కలసిన వారిలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాస్కపురి సుధాకర్, అర్షం రాజ్‌కుమార్, ఉపాధ్య క్షులు చింతల సత్యనారాయణ, సీరిమల్ల సదానందం, గోకారపుశ్యామ్, బోడిగే శ్రీనివాస్, దొమ్మటి శ్రీకాంత్, బత్తిని రాజేందర్ బొమ్మగాని ఆదర్శ్ గౌడ్, పాడిశెట్టి కర్నాకర్‌లు ఉన్నారు.

'లక్షడప్పుల వేల గొంతులు' జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫిబ్రవరి 7న రాష్ట్ర రాజధానిలో నిర్వహించనున్న లక్షడప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట్ల మహేష్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు సురేంద్ర మాదిగ పాల్గొని మాదిగ జాతికి అత్యున్నత మైన పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగకు దక్కడం ఆనందకరం అని మందకృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిల్లి కృష్ణ ఫర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ కాజీపేట మండల నాయకులు రాజార క్రాంతి మాదిగ ,మాతంగి కిరణ్ మాదిగ ,మాచర్ల శేఖర్ మాదిగ ,కాంగ్రెస్ నాయకులు కాంపల్లి లక్ష్మణ్, కాలేశ్వరం వంశీ, పొలిమేర గోపి, పొడిశెట్టి జార్జ్, బట్టు దమోదర్ ,బీర్రు ఏకాంబరం, అరుంధతి ,మాదిగ కుల సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, కో కన్వీనర్ రామగిరి శ్రీనివాస్, ఆర్గనైజర్ కొండ్ర తిరుపతి, జన్ను పృథ్వి ,జేరిపోతుల బాబు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF I-ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA.
I.A.NO. 78 OF 2024 IN O.S. NO.1267 OF 2022.

Between :-
Gousiya Begum ...Petitioner-Plaintiff.
And
Md. Shaik Madar and others ...Respondents-Defendants.

To
R.18. Md.Umera, D/o Md. Shaik Madar, age 35 years, Occ: Household, R/o Chintalpally Village, Elkathurthy Mandal, Hanamkonda District, proposed defendant/respondent.

Whereas the above named petitioner-plaintiff has filed the above petition for your impleadment in the above suit and the same is posted on 27-2-2025 for your appearance. You are hereby called upon to appear in person or through advocate in the above court on 27-2-2025 at 10:30 A.M. and submit your counter, if any. If you fail to attend the honourable court on the above date, the matter will be decided in your absence.
Dated 27-1-2025.

// By Order of the Court //
MOHD. VALIUDDIN
Advocate for the Petitioner- Plaintiff,
H.No.14-2-104,
Mandi Bazar,Warangal.
Date:27-1-2025. Cell:9848228127

IN THE COURT OF THE I-ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO. 4954 OF 2022

Between:
Canara Bank, Kakatiya Colony Branch, Hanamkonda, Rep. by its GPA Holder ....Plaintiff.
And
Sri Lakshmi Mahila Podupu Sangham rep. by its President Smt. Janga. Kavitha ....Defendant.

D.1.Sri Lakshmi Mahila Podupu Sangham rep. by its President Smt. Janga.Kavitha W/o. Kiran, R/O. H.No.3-9-351, Reddy colony, Hanumakonda.
D.2. Smt. Janga.Kavitha W/o. Kiran, R/o. H.No.3-9-351, Reddy colony, Hanumakonda.
D.3. Smt. Gadam.Sravanthi, W/o. Santhosh, R/o. H.No. 3-9-28, Reddy colony, Hanumakonda.
D.4. Smt. Gunda.Srilatha W/o. Sadashivudu, R/o. H.No.3-9-350, Reddy colony, Hanumakonda.
D.5. Smt. Mekala.Shobha W/o. Kumar, R/o.H.No. 4-2-58, Dasari wada, Kothur, Hanumakonda.
D.6. Smt.Janga.Harika,W/o.Srinivas, R/o. H.No.3-14-27, Yadavanagar, Krishna Colony Hanumakonda.
D.7. Smt.Mamindlapelli.Radhika . W/o. Ugender, R/o. H.No.3-14-113, Yadavanagar, Krishna Colony, Hanumakonda.
D.8. Smt. Chaganti. Upendra W/o. Rajaiah, R/o. H.No. 3-14-113, Yadava nagar, Krishna Colony, Hanumakonda.
D.9. Smt.Koumjula.Sangeetha W/o. Ramesh, R/o.H.No.3-9-333, Reddy Colony, Hanumakonda.
D.10. Gudla.Mamatha. W/o. Shyam R/o. H.No. 3-9-653/1, Yadavanagar, Krishna Colony, Hanumakonda.
D.11. Smt. Pendyala.Ribka W/o. Raju,R/o.H.No.2-134/1, K.C.Colony, Bheemaram.

Please take summons that the above suit is posted to 07-02-2025 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 07-02-2025 by 10.30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.

(By order of the Hon'ble Court)
BH. NAGESWARA RAO
Advocate
16-4-1114, Shivanagar,
28-01-2025 Warangal.

తహసీల్దార్ రవికుమార్‌కు బండి రాజయ్య ఘన సన్మానం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల తహసీల్దార్ రవికుమార్ మండల ప్రజలకు సేవలందించి ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్పీ కిరణ్ కరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న విషయం తెలిసిందే. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్‌ను కాళేశ్వరం దేవస్థాన మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండి రాజయ్య, మాలమహానాడు మంథని నియోజకవర్గ కోకన్వీనర్ లింగాల సురేష్ మర్యాదపూర్వక కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

తుమ్మల వెంకటరెడ్డి మనవరాలు జన్మదిన వేడుకలు

హాజరైన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మనవరాలు జన్మదిన వేడుకలు మండలంలోని పస్రా పీఎస్ఆర్ గార్డెన్స్‌లో బుధవారం ఘనంగా నిర్వ హించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పద్మ దంపతుల కుమారుడు శశాంక్ రెడ్డి, కోడలు భార్గవి కూతురు మౌక్తిక లత పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వాలు విఫలం

- జిల్లా అభివృద్ధికి రూ.5లక్షల కోట్లు కేటాయించాలి
- సకల జనుల సమస్యల పరిష్కారమే లక్ష్యం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



దేశంలో, రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.5 లక్షల కోట్ల నిధులు అవసరమని, వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, జిల్లాలో సింగరేణి బొగ్గు బావులు, విద్యుత్ కేంద్రాలు ఉన్నాయని, రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, సకలజనుల సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) లక్ష్యమని, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగిన పార్టీ రాష్ట్ర 4వ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులుగా తనను ఎన్నుకున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్టు చెప్పారు. కరోనా కష్ట కాలంలో మండుటెండలో ప్రజా సమస్యలపై 450 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పాదయాత్రలో గుర్తించిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ప్రధానంగా జిల్లాలోని 12 మండలాలు సమగ్ర అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వాలు రూ.5లక్షల కోట్ల నిధులు కేటాయించాలని తెలిపారు. బొగ్గు ఉన్న ప్రతి ఏరియాలో రైల్వే మార్గం ఉందని, కానీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రాజెక్టులు, సింగరేణి బొగ్గు బావులు, జెన్ కో, పరిశ్రమలు ఉన్నప్పటికీ రైల్వేమార్గాన్ని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పాటు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గుట్టలలో ఇనుప ఖనిజం ఉందని సిమెంట్ ఫ్యాక్టరీ కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ 49 కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు రూ.26వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సిద్ధపడుతుందని, తద్వారా రాష్ట్రాలలో పెత్తనం పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందుబాటులోకి తేవాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, రైతు సమస్యలను తీర్చాలని అన్నారు. కార్మికుల కష్టాలను గుర్తించి వేతనాలు పెంచాలన్నారు. జిల్లాలోని మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల ద్వారా ఈ జిల్లాలో రైతులకు సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని గ్రామాలలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి భూ నిర్వాసితులైన దుబ్బపల్లి, గడ్డిగానిపల్లి ప్రజలకు పునరావాసం కల్పించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. భూపాలపల్లి పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని నెరవేర్చాలన్నారు. ఉపాధి హామీ కింద ఇక్కడి ప్రజలకు 200 రోజులు పని కల్పిస్తూ రూ.200 రోజువారి కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమరశీల పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, పోలెం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రంథాలయం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ భవనానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్ కోసం సింగరేణి అధికారులతో చర్చించి త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదనంగా గ్రంథాలయంలో పుస్తకాల అమరిక కోసం ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పుస్తక విభాగం, పత్రికల విభాగాలకు వేర్వేరు పార్టిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుత ప్రాంగణంలో ఉన్న సెల్ టవర్ పక్క నుంచి ప్రధాన గేటు ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సింగరేణి అధికారులతో చర్చించి గ్రంథాలయ ప్రాంగణంలో ఉన్న కర్రను తొలగించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ కార్యదర్శి శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాసులు, ఏఈ మహేందర్, గిర్దావర్ రామస్వామి, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పిస్తున్నాం బాగా చదవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-గణపురం



అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎద గాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం గణపురం కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదితోపాటు వంట సామా గ్రిని, విద్యార్థుల కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో నిలువచేసిన వంట సామాగ్రిని తనిఖీ చేసి సరిపడా వస్తువులు ఉన్నాయా లేదా, సామాగ్రి అవసరం ఉందా అని ఎస్ఓ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చలికాలంలో అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన గీజర్‌లు పనిచేస్తున్నాయా, దుప్పట్లు సరిపడా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, స్నానాల గదులు పాతబడి పోవడం వల్ల విద్యార్థినిలకు ఇబ్బంది ఎదురవుతుందని, లో వోల్టేజీ సమస్య ఉందని, మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఎస్ఓ లావణ్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఆశ్రమ పాఠశాలలను నిరంతరం తనిఖీ చేయాలని డీఈఓను ఆదేశించారు. అనం తరం కుందూరుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. డీఈఓ రాజేం దర్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీఓ భాస్కర్, గిర్దావర్ దేవేం దర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకాళేశ్వరం పనులను తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం కాలువకు సంబంధించిన సర్వే పనులను బుధవారం అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. త్వరితగతిన సర్వే పూర్తిచేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థుల సహకారంతో కాలువ పనులు వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ ప్రహ్లాద్, సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ రాములు, మండల సర్వేయర్, తదితర అధికారులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విస్తృత పర్యటన

- సమస్యలు తెలుసుకుంటూ...చిన్నారులను పలకరిస్తూ..

నవతెలంగాణ-మల్హర్‌రావు(మహాముత్తారం)

మహాముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ విస్తృతంగా పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. చిన్నారులను పలకరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర నిర్వాహకులతో మాట్లాడిన ఆయన సమీపంలోనే బొమ్మరిల్లు ఆటలు ఆడుతున్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. బిడ్డా ఏం చేస్తున్నారని అడిగితే అన్నం కూరలు వండుతున్నామని చెప్పడంతో వాటిని చూపించాలని కోరారు. దీంతో చిన్నారులు సరదాగా వండిన వంటకాలను ఆయనకు చూపించారు.ఏం చదువుతున్నారని, ఏ స్కూల్ అంటూ పలకరించి ఆ చిన్నారులతో ఫోటో దిగడంతో చిన్నారులు ఆనందంలో తేలిపోయారు.

ఎదురెదురుగా ఢీకొన్న వాహనాలు

- ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రేగొండ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో చిట్యాలకు వెళ్లే దారిలో గడిపల్లికి చెందిన పత్తి కృష్ణరెడ్డి తన వ్యక్తిగత పని ముగించుకొని బైక్‌పై వస్తున్నాడు. చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన కొల రాము తన టాటాఏస్ వాహనం స్థానిక గుడ్ లైఫ్ స్కూల్ నుండి పోలీస్‌స్టేషన్ వైపు వెళ్తున్న క్రమంలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైక్ పై ఉన్న కృష్ణారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న బ్లూ కోర్ట్ కానిస్టేబుళ్ళు నరేష్, అరుణ్‌కుమార్ గమనించి బాధితున్ని ఆస్పత్రికి తరలించారు. టాటా ఏస్ వాహనాన్ని, ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు.



పీహెచ్‌సీ, సబ్ సెంటర్లను కేంద్ర బృందం సందర్శన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రంగాపూర్ ఉప కేంద్రాన్ని కేంద్ర బృందం డాక్టర్ శ్రవణకుమార్, డాక్టర్ రాజ్‌కుమార్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం బుధవారం సందర్శించింది. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, మందులు, కల్పిస్తున్న వసతులపై, గర్భిణులు, బాలింతలకు అందే సేవల గురించి వైద్యాధికారిని నాగరాణి, రంగాపూర్ ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వాణి, ఏఎన్ఎం, ఆశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రంపై చేసిన అధ్యాయాన్ని కేంద్రానికి సమర్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ చిరంజీవి, డీడీఎం మధుబాబు, డాక్టర్ సంధ్య, సూపర్వైజర్ సునిత, ఏఎన్ఎం జమున, ఆస్పత్రి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

ఎంపిడిఓకు ఈజీఎస్ సిబ్బంది వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెండింగ్ వేతనాలు ఇప్పించాలని మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ(ఈజీఎస్) సిబ్బంది కోరారు. బుధవారం మండల ఎంపీడీఓ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. ప్రభుత్వం మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధిహామీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ గిరి హరీష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సీఐటీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్(సీఐటీయూ) డైరీ, క్యాలెండర్‌ను బుధవారం కేటీపీపీ సీఈ ప్రకాష్ ఆవిష్కరించారు. సీఐటీయూ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బంధు సాయిలు. కార్యదర్శి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య, సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్షులు ఇనుగాల కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కొడపాక కిరణ్. తుండ్ల సురేష్, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, సురేష్, మారపల్లి భూమయ్య నారాయణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టిజన్ నాగరాజు కుటుంబాన్ని ఆదుకుంటాం

- కేటీపీపీ సీఈ శ్రీ ప్రకాష్

నవతెలంగాణ-గణపురం

కేటీపీపీలో ఆర్టిజన్ కార్మికునిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన మానేటి నాగరాజు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కేటీపీపీ సీఈ ప్రకాష్ అన్నారు. బుధవారం కేటీపీపీ సర్వీస్ బిల్డింగ్‌లో ఆర్టిజన్ కార్మికుడు మానేటి నాగరాజు సంతాప సభ ఆర్టిజన్ కార్మికులు నిర్వహించారు. ప్రకాష్ హాజరై నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగరాజు మరణించడం బాధాకరమని తెలిపారు. ఆర్టిజన్ కార్మికులకు కేటీపీపీలో నిర్వహిస్తున్న 'అక్యూపేషనల్ హెల్త్ చెకప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎస్ఈలు, డీఈలు ఇంజినీర్ అసోసియేషన్ నాయకులు, వివద ట్రేడ్ యూనియన్ నాయకులు, ఓఅండ్ఎమ్, ఆర్టిజన్ కార్మికులు, ఆర్టిజన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



మినీ మేడారం జాతరకు నిరంతర వెలుగులు

- టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి
- మేడారంలో విస్తృత పర్యటన

నవతెలంగాణ -తాడ్వాయి

ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నిర్వహించే మినీ మేడారం జాతరకు నిరంతర విద్యుత్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీ ఎన్పీడీసీఎల్) సీఎండీ వరుణ్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడారంలో విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. దేవదాయశాఖ అధికారులు పూజారులు ఆయనకు స్వాగతం పలికి గద్దెల వద్దకు తీసుకెళ్లి, ఆదివాసి సంప్రదాయాల ప్రకారం పసుపు, కుంకుమ, చీరే, సారే, పూలు, పండ్లు, బెల్లం(బంగారం) సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర పరిసరాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్ స్టేషన్లను పరిశీలించారు. అనంతరం సీఎండీ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ మేడారం మినీ జాతరకు రూ.22.54లక్షలతో నిరంతర విద్యుత్ వెలుగులు అంత రాయం లేకుండా అందించనున్నట్టు తెలిపారు. మినీ జాతర పరిసరాల్లో కొత్తవి 10, పాతవి18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేడారం పరిసర గ్రామాల్లో ప్రతి విద్యుత్ లైన్ తనిఖీలు నిర్వహించి, విద్యుత్తు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. విధుల్లో విద్యుత్‌శాఖ అధికారులతోపాటు మరో120మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మినీ జాతరకు వచ్చే ప్రజలకు తగ్గట్టు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆయన వెంట సీఈ బికన్ సింగ్, ఎస్ఈ మల్సూర్ నాయక్, డీఈలు పులుసం నాగేశ్వరరావు, సదానందం, ఏడిఈలు వేణుగోపాల్, సుధాకర్, తాడ్వాయి ఇన్‌చార్జి ఏఈ రమేష్, ములుగు ఏఈ, ఎన్పీడీసీఎల్ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ఐద్వా

నవతెలంగాణ-వాజేడు



వాజేడు మండలం ప్రగళ్లపల్లి ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఐద్వా ఆధ్వర్యంలో ఎంపీడీఓ విజయకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి కాలనీలో సరైన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలం సీజన్‌లో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. వరద నీరు ఇళ్లలోకి చేరి ముంపునకు గురై అనేక రోగాల బారిన పడు తున్నట్లు తెలిపారు. పాలకులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చే శారు. ప్రగళ్లపల్లి ఎస్సి కాలనీకి డ్రైనేజి, అంతర్గత సీసీ రోడ్డు మంజూరు చేయా లని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు పుల్లూరు యశోద, తిప్పనపల్లి రాధ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య

నవతెలంగాణ - ములుగు



రెండేండ్లుగా పెండింగ్ ఉన్న ఆశ్రమ పాఠశాలలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయుల బిల్లులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల బిల్లులను పే రివిజన్ కమిషన్ నుండి నివేదికలను ప్రభుత్వం వెంటనే తెప్పించుకొని వెంటనే బిల్లులు మంజూరు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆటసదయ డిమాండ్ చేశారు. బుధవారం వెంకటాపూర్ మండ లంలోని నరసాపూర్, పాలంపేట, బూర్గుపేట, లక్ష్మీదేవిపేట వెంకటాపూర్ ఉన్నత పాఠశాల, వెంకటాపూర్ జూనియర్ కళాశాలలను సందర్శించారు. విద్యా సంస్థల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి ప్రాతి నిధ్యం చేయడం కొరకు తెలుసుకున్నారు. వారి వెంట ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్, తదితర ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాడతా

- జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉపాధ్యాయ అధ్యాపకుల విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడారు. సీపీఎస్, 317 జీవో బాధితులకు న్యాయం చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని అన్నారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల సమస్యలు సరిగా ప్రాతినిధ్యం జరగక పోవడం బాధాకరమన్నారు. గతంలో శాసన మండలి సభ్యునిగా పనిచేసిన కాలంలో అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్టు చెప్పారు. ఫిబ్రవరి లో జరుగబోయే ఎంఎల్సి ఎన్నికలలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎంఎల్సి ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులందరూ మొదటి పాదాన్యత ఓటు వేసి గెలి పించాలని అభ్యర్థించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, జిల్లా అధ్యక్షులు సిరువ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధు సూదన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు బానోత్ విజయ్, తాడ్వాయి మండల అధ్యక్షులు కందిక రాజు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ములుగు ఓఎస్డి గీతె మహేష్ బాబా సాహెబ్

నవతెలంగాణ - ములుగు

వాహనదారులు విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ములుగు ఓఎస్డీ గీతె మహేష్ బాబా సాహెబ్ తెలిపారు. బుధవారం ములుగు డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ములుగు ఎస్పీ శభరీష్ అదేశాల మేరకు ములుగు పోలీస్‌శాఖ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో దాదాపు 300మంది వాహనాదరులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓఎస్డి హాజరై మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో చాలా వరకు జరిగిన రోడ్ ప్రమాదాల్లో హెల్మాట్ లేకుండా బైక్ నడపడం, రాంగ్ రూట్‌లో రావడం, తాగి వాహనాలు నడపటం వల్లే జరిగినట్టు చెప్పారు. ఫిబ్రవరి 1 నుండి స్పెషల్ డ్రైవ్ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్, సీఐ వి శంకర్, ఆర్టీఓ శ్రీనివాస్, ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ములుగు మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ పరిధి కొత్తూరు గ్రామంలో ఊరట్టం ఎంపీటీసీ పరిధి మండలంలోని పార్టీ గ్రామశాఖలు, సీనియర్ నాయకులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎంపీటీసీ పరిధి సమన్వయ కమిటీని,ఊరట్టం,మేడారం,కల్వపల్లి గ్రామ పంచాయతీ సమన్వయ కమిటీలను ఎన్నుకున్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మండల సమన్వయ కమిటీ సభ్యులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, జాజ చంద్రం, గోపన బోయిన కొమురయ్య, జీడి బాబు, మాజీ సర్పంచులు చిడం బాబురావు, గొంది శ్రీధర్, గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జల మహేష్, గజ్జల సమ్మయ్య, పీరీల నరేష్, భుశబోయిన శంకరయ్య, పుర్రి సరూప, ఇర్ప విజయ, సతీష్, పోషాలు, చెల్మయ్య, అశోక్‌రెడ్డి, బద్రమ్మ, గొరిగా శ్రీను, గొరిగ రవి, నల్లముక్క శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం బాధితుడి కుటుంబానికి చేయూత

మండలంలోని వెంగళాపూర్ గ్రామపంచాయతీ పరిధి గోనెపల్లి గ్రామానికి చెందిన రెకల ముత్తయ్య-రామక్క ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. బుధవారం బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడె నాగజ్యోతి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వచ్చి సందర్శించి పరిశీలించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం వారి కుటుంబానికి తనవంతు వంట సామాగ్రి, వంట పాత్రలు, దుస్తులు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేశారు. అగ్నిప్రమాదంలో రొక్కల ముత్తయ్య-రామక్క కుటుంబం సర్వం కోల్పోవడం బాధాకరమని అన్నారు. బర్నింగ్ కేసు కింద ప్రభుత్వం వారి కుటుంబానికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని, తక్షణ సహాయం కింద ఐటీడీఏ ద్వారా రూ.25 వేలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పీటీసీ రామసాహాయం శ్రీనివాస్ రెడ్డి, గోపనబోయిన కొమురయ్య, జీడి బాబు, ఇర్ప విజయ, మాజీ సర్పంచ్‌లు గొంది శ్రీధర్, చిడం బాబురావు, గడ్డం అరుణ, నాయకులు కందు కూరి సమ్మయ్య, స్వరూప, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : బడే నాగజ్యోతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉండి ఆదుకుంటుందని పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలంలో ఆమె పర్యటించి కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. చల్వాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్తుభద్రయ్య ఇటీవల యశోద హాస్పిటల్‌లో హార్ట్ ప్రాబ్లమ్‌తో చికిత్స పొందిన విషయం తెలుసుకొని పరామర్శించారు. చల్వాయి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు కొండా రమేష్ తల్లి సరోజన చెయ్యి ఫ్యాక్చర్ కాగా పరామర్శించింది. గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహనాయక్, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్, చల్వాయి మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, బొల్లం ప్రసాద్ భూరెడ్డి మధు, తాడ్వాయి మాజీ జెడ్పీటీసీ రామసాయం శ్రీనివాస్, రేండ్ల శ్రీనివాస్ చుక్క గట్టయ్య, ఓదేలు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని, మండలంలోని ప్రభుత్వ భూము లకు హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములను హద్దులు నాటి కాపాడాలని ఉప తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో, మండల కేంద్రంలోఅన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు నాటాలని రెవెన్యూ వారిని కోరారు. అలాగే ప్రభుత్వ భూములకు ఫినిషిగ్ చేసి బోర్డు నాటాలని విజ్ఞప్తి చేశారు. కాపాడని పక్షంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో పేదల చేత గుడిసెలు వేసిపేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండె బోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్,వడ్లకొండ సుధాకర్ ,యాతం సమ్మయ్య, నాయకులు శంషాద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రాను విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



నవతెలంగాణ-పాలకుర్తి

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన బానోతు రాను నాయక్ విగ్రహ ఏర్పాటుకు మండల కేంద్రంలో బుధవారం జీసీసీ మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీ నాయక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ రాను నాయక్ రజాకార్ మూకల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజన ముద్దుబిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ గోవర్ధన్, బానోతు రమేష్, ధరావతు మహేష్, గుగులోతు లక్పతి, హపావత నరేష్, లాకావత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని భర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని ప్రపంచ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలబెట్టిన మహెూన్నత వ్యక్తి గద్దర ని అవమానకరంగా వ్యాఖ్యానించిన బీజేపి ఎంపీ బండి సంజయ్ ని తక్షణమే ఎంపీ పదవి నుండి, మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి బీజెపి నుండి బహిష్కరించాలని గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు, విప్లవ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో గద్దర్ అభిమానులు, వివిధ ప్రజా సంఘాలు, విప్లవపార్టీల ఆధ్వర్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూమ రంగయ్య, చిలువేరు కృష్ణమూర్తి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి జి సాంబయ్య మాట్లాడుతూ బండి సంజయ్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా చైర్మన్ నారగోని ఎల్లయ్య. దేవరాయ సాయిలు, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమస రమేష్ గౌడ్, సంగి వెంకన్న, కొనకటి కళింగరాజు. జోగు పరశురాములు, గోగుల దేవరాయ వెంకన్న, సంపత్, బండిపెల్లి వెంకన్న, గోనె మహేందర్‌రెడ్డి, దౌపాటి రవి, గొనె కిరణ్, విరమల్ల వెంకన్న, విరమనేని నర్సింహారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీజీవీబీ రాష్ట్ర చైర్మన్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ లింగాలఘణపురం

తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ చైర్మన్ వై.శోభను బుధవారం హైదరాబాద్ నల్లకుంట లోని రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రజక కులవత్తిదారులకు అధునాతన ధోభీ యంత్రాలకు రుణాలు మంజూరు చేసేవిధంగా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గోపి రజక, పాతనబోయిన సంతోష్, ఏదునూరి నరేష్ , కోలిపాక రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ఆర్‌కేఎస్ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్లలో ఫిబ్రవరి 3న భవన కార్మిక ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్తపురం శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం బీఎన్ ఆర్‌కేఎస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్య ఉద్యమించాలని కోరారు. ఈకార్యక్రమంలో నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల స్వామి , జిల్లా ఉపాధ్యక్షులు నల్ల లక్ష్మయ్య, దామెర రమేష్, దామెర రాజు, గంపల కృష్ణ, నల్ల ఇసాక్, గొంగళ్ల వెంకటన్న, బండి పాపయ్య, బండారి ఆంజనేయులు, మిడతపల్లి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం నేలపోగుల కు చెందిన సింగపురం చంద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వారి కుటుంబాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని అందించారు. వీరితోపాటు గ్రామశాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఓబిసి సెల్ సభ్యులు జోగు రాజు ప్రధాన కార్యదర్శి గొల్లకొండ నాగరాజు యూత్ ఉపాధ్యక్షులు పన్నీర్ అరుణ్ జనగాం నరసింహ సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య గుగ్గిల్ల అబ్బసాయిలు, మైల సాయిలు సులుగూరి యాదగిరి పాశం సాయిలు బాసి పాక బిక్షపతి, గొల్లూరి కష్ణ, మెంతన కష్ణ, భాషిపాక రాజు, గుగ్గిళ్ళ కష్ణ, కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణపై దృష్టిపెట్టాలి

నవతెలంగాణ-పాలకుర్తి



గాలికుంటు వ్యాధి నివారణపై రైతులు దృష్టి పెట్టి పశు సంపదను కాపాడుకోవాలని మండల పశు వైద్యాధికారి దేవిరెడ్డి అశోక్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని కోతల బాధలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ, పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భాదరణ చేయించనిచో ఆడదూడలు మాత్రమే పుడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో 78 పశువులకు పరీక్షలు నిర్వహించామన్నారు. పశు వైద్య శిబిరంలో జె విఓ శివప్రసాద్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, మధుమోహన్, ఏ.వెంకటయ్య, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి తీసుకొచ్చాం





- భూ సమస్యల రహిత నియోజకవర్గంగా పాలకుర్తి
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

భూ సమస్యలను పరిష్కరించి రైతులకు అండగా నిలిచేందుకే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టాన్ని కూకటివేళ్లతో తొలగించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూభారతికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ధరణిచట్టంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంలాంటిదన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై రాష్ట్రంలోనే పాలకుర్తిలో రైతులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో రాష్ట్ర వ్యవసాయ రైతుసంక్షేమ సమితి చైర్మన్ కోదండరెడ్డి, ఎమ్మెల్సీ ముద్దసాని కోదండరాం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, భూభారతి రూపకర్త భూమి సునీల్ కుమార్, జనగామ జిల్లా రెవెన్యూవిభాగం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ధరణి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోనే పాలకుర్తిలో రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. ధరణి చట్టంలో భూ సమస్యలు ఎక్కువయ్యాయన్నారు. గత ప్రభుత్వ మోసాలకు లక్షలాదిమంది రైతులు మోసపోయారని తెలిపారు. భూములు మింగే అనకొండ లాగా గత ప్రభుత్వం ధరణి చట్టాలను రూపొందించింది అన్నారు. ధరణితో గ్రామాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు లేవని నిరూపించేందుకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. ధరణితో మోసపోయిన రైతులే గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజాపాలన నాలుగు అంశాలను పారదర్శకంగా అమలు చేసి పైలెట్ ప్రాజెక్టులుగా గ్రామాలను ఎంపికచేస్తే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోవడం లేదని విమర్శించారు. భూభారతిచట్టం రైతులపాలిటవరం లాంటిదని, అధికారులకు అధికార హక్కు కల్పిస్తుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా అభివ ద్ధి చేసి తీర్చిదద్దుతానని తెలిపారు. అభివృద్ధిలో రాజీ పడేది లేదని నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చేందుకు చర్యలు చేపడతానని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. చిల్లర విమర్శలను పట్టించుకోబోనని స్పష్టం చేశారు.

భూ సమస్యల రహిత నియోజకవర్గంగా పాలకుర్తి : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రెడ్డి

భూ సమస్యల రహిత నియోజకవర్గం గా పాలకుర్తి నియోజకవర్గం తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి 2025 భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. భూభారతి చట్టం రైతాంగానికి చుట్టంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు భవాని, చెవిటి వెంకన్న, లిఫ్స్ స్వచ్ఛంద సంస్థ అడ్వైజర్ కర్ణాకర్ దేశాయి, ఆర్డీవోలు డిఎస్ వెంకన్న, కొర్ర గోపిరామ్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, తహసిల్దార్లు పి.శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, చంద్రమోహన్, శ్రీనివాస్, మహేందర్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్





నవతెలంగాణ-జనగామ

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పైన విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ విద్యార్థులకుసూచించారు. ఎడోద్వాజసంస్థ వ్యవస్థాపకుడు, సిఈఓ మధులా ష్ బాబు నేతృత్వంలో ప్రారంభమైన ఫ్లోబస్సు కలాం స్ఫూర్తియాత్ర బుధవారం జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల/ కళాశాలకు చేరుకుంది.ఈ కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఫ్లో బస్సులోని ఐఒటీ, ఏఆర్/వీఆర్, రోబోటిక్స్, ఏఐ, 3డి ప్రింటింగ్ వంటి 16 ఆధునిక సాంకేతికతలను తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతీ విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ మీద అవగాహన కలిగి ఉండటమే కాకుండా నూతన ఆవిష్కరణల దిశగా టెక్నాలజీని ఉపయోగించే స్థాయికి ఎదగాలన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ప్రారంభమైన ఈ యాత్ర, ఆధునిక సాంకేతికతను రాష్ట్రంలోని విద్యార్థులకు చేరవేసి, వారికి ఆవిష్కరణశక్తి, శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోందన్నారు. ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా సాంకేతికతలను బహిర్గతం చేయడమే కాకుండా విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించి ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా అందిస్తుందన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానంపైన అవగాహన పెంచుకుంటే వారు కేరీర్ లో ఉన్నత స్థానంలో నిలబడతారన్నారు. అనంతరం వంట గదిని, సరుకులని, టాయిలెట్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈరోజు మెనూని, పప్పులు, ఇతర వంట సామాను, గుడ్లు తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. వంటగదిలోవంటల తయారీ విధానంను చూసి... ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో డిసిఓ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఫ్లోబస్ బృంద సభ్యులు శ్రీజ, సోగల అర్చన నాగపురి ఎస్.అజయ్‌రెడ్డి, దిలీప్ కుమార్, సాయి సుబ్రమణ్యం, రోహిత్ జలగం, ఫ్లో బస్సు పైలట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖ, రవాణా శాఖ ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్‌ను జనగామ ఎంవిఐ శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తించాలని సూచించారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు వీధిపాలవుతాయన్నారు. కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అంతకుముందు పాలకుర్తి పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సిఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎంవిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదని తెలిపారు. హెల్మెట్లు ఆత్మ రక్షణకు దోహదపడతాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఈ ఏడాది పాలకుర్తి ప్రాంతంలో 45 మంది మత్యువాత పడ్డారని తెలిపారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరమని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు, ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్ సీటు బెల్టు వాడాలని తెలిపారు. వాహనాలకు డ్రైవర్ లైసెన్స్ తో పాటు అన్ని రకాల పత్రాలు ఉండాలని సూచించారు. నంబర్ లేని వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టంచేశారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు రవాణా నిబంధనలను పాటించాలని సూచించారు. పాఠశాలల బస్సు డ్రైవర్లకు శ్రీనివాస్ గౌడ్ యూనిఫామ్‌లను అందజేశారు. 60ఏళ్లవృద్ధుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడంతో వృద్ధుడిని ప్రోత్సహించి బహుమతిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం లింగారెడ్డి, చింతా రాజు, యు.సృజన్‌కుమార్, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, పాఠశాలల ప్రిన్సిపాల్లు వీరమనేని వెంకటేశ్వరరావు, జక్కుల రవీందర్, రాపాక విజయ్, నరేందర్ రెడ్డిలతోపాటు విద్యార్థులు, వాహనదారులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బిడ్జి నిర్మించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్



నవతెలంగాణ-జనగామ

పట్టణ సమీపంలోని బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. బాణాపురం ఇండ్ల సమీపంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షలో ధరావత్ గంగమ్మ, గడ్డం రమా, ముప్పిడి వనజ,పాము వెంకటమ్మ, వసంత, నీలిమ, పద్మ, కుమారి, గుండె మల్లేష్, రాగా లంజయ్య, మేడ ఆనందం,సల్లె ప్కుమార్, మంద నరసింహులు, నల్ల యాకయ్య, బాలోతు వరమ్మ, మమత, ఉపేంద్ర తదితరులు కూర్చున్నారు. ఈ దీక్షలను జోగు ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్‌పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలన్నారు. సోమవారం వరకు అధికారులు బ్రిడ్జి నిర్మాణం విషయంలో స్పందించకపోతే ఆరవ తేదీన కలెక్టరేట్ ను ముట్టడిస్తామని తెలిపారు. ఈ విషయంలో అనేకమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలు వినతి చేసుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయంపై చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బూడిద ప్రశాంత్, ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు టీవీ వితరణ

నవతెలంగాణ-దేవరుప్పుల



లయన్స్ క్లబ్ డైమండ్స్ జిల్లా పూర్వ అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్ తాతబినానమ్మ గట్టు వెంకటయ్య రామక్క జ్ఞాపకార్థం ధర్మపురం బీఆర్‌తండా ప్రభుత్వ పాఠశాల ఎల్ఇడి టీవీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఇరుకుల శ్రీనివాస్ సంధ్య,గట్టు శ్రీనివాస్ , గట్టు సోమనర్సయ్య, లయన్స్ క్లబ్ జనగామ డైమండ్ అధ్యక్షుడు లయన్ గోడిశాల శివరామకష్ణ, ప్రధాన కార్యదర్శి కందుకూరి నాగరాజు, కోశాధికారి పరుష సిద్దయ్య పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర కీలకం

- రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలులో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగాపనిచేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ అధికారి ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేసిన హ్యాండ్‌బుక్‌ను చదివి అవగాహన తెచ్చుకోవాలన్నారు.

అనంతరం ఎంపీడీఓలతో సమీక్షిస్తూ, గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలనీ ఎంపీడీఓలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పంచాయతీ సెక్రటరీ లు పన్ను వసూళ్ల పైన దృష్టి పెట్టాలన్నారు. నర్సరీలగురించిమాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీ నర్సరీల్లో బ్యాగ్‌లలో విత్తనాలను నాటలని, నారు మ డులను విధిగా పెంచాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ మాధురిషా, డిఆర్‌డిఓ వసంత, డీపీవో స్వరూపరాణి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్‌లో బ్యాంక్‌ఆఫ్‌బరోడా శాఖ ఏర్పాటు

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-జఫర్‌గడ్

35ఏళ్ల తర్వాత మండల కేంద్రంలో బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ ఏర్పాటు కాబోతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంజూరైన బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటుకు కావాల్సిన భవనాలను సంబంధిత బ్యాంక్ ఆర్ఎం, బ్రాంచ్ మేనేజర్ ఇతర అధికారులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చినహామీ మేరకు బ్యాంక్ ఏర్పాటుకు అనుమతులు తీసుకువచ్చాను.బ్యాంక్ అధికారులతో కలిసి బ్యాంక్ ఏర్పాటుకు భవనాలను పరిశీలించి, మెయిన్ రోడ్డుపై నిర్మాణంలో ఉన్న భవనంలో బ్యాంక్ ఏర్పాటుకు అధికారులు అంగీకారం తెలిపారు.మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ ఎట్టకేలకు నెరవేరబోతుందని అన్నారు. దాదాపు 35ఏళ్ల తర్వాత జఫర్ గడ్ మండల కేంద్రంలో బ్యాంక్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటుకు సంబందించి ఆర్బీఐ అనుమతులు వచ్చాయని అన్నారు. జఫర్‌గడ్ మండలంలో బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ మెయిన్ రోడ్డుపై నిర్మాణంలో ఉన్న భవనంలో బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు అధికారులు అంగీకరించారు. వెంటనే భవన యజమానితో బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పనులను వెంటనే పూర్తి చెయాలని సూచించారు.

బ్యాంక్ అధికారులు, భవన యాజమాని సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేసి ఫిబ్రవరి 24న బ్యాంక్ ప్రారంభోత్సవం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన రాపోలు జనార్ధన్ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకయ్య, నెమరుగొమ్ముల వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

5

గురువారం జనవరి 30, 2024 www.navatelangana.com



సేంద్రీయ సాగుతో అధిక దిగుబడి

వరి పంట సంరక్షణ పద్ధతిలో మెలకువలు

నవతెలంగాణ కేసముద్రం రూరల్

వరి పంటపై సోకుతున్న వ్యాధులపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మాలతి, క్రీబ్‌కో సంస్థ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రంలోని కేసముద్రం స్టేషన్ రైతు వేదికలో కేసముద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన మాలతీ,రామకృష్ణయ్య హాజరై మాట్లాడారు. వరి విత్తనాలు విత్తినప్పటినుంచి వరి నాటు వేసే వరకు చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకున్నట్లయితే గొట్టం నివారణ, కత్తెర పురుగు నివారణ, సుడిదోమ నివారణ, చిడపిరుగుల నివారణ చాలా సునాయాసంగా అధికమించొచ్చని సూచించారు. ఎరువులు తక్కువ మోదాలో వాడాలన్నారు.కాంపోస్ట్ ఎరువులు, పచ్చి రొట్టె వాడకం వల్ల భూమిలో సారం పెరిగి అధిక ఉత్పతి పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పొదిల నరసింహారెడ్డి, శాగంటి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, బండి వెంకన్న, జూకంటి కుమారస్వామి క్రీబ్ కో సేల్స్ ఆఫీసర్ తులసీదర్ రెడ్డి రైతు విస్తరణ అధికారి లావణ్య వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రనాయక్‌తో గ్రామాల అభివృద్ధి

-కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సూరబోయిన ఉప్పలయ్య

నవతెలంగాణ -మరిపెడ

డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వం విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ కృషితోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధిస్తాయని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సూరబోయిన ఉప్పలయ్య అన్నారు. బుధవారం గుండెపూడి గ్రామంలో ఉప్పలయ్య ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ నుండి 10లక్షల రూపాయల విలువ గల అంతర్గత సిసి రోడ్డు పనులకు ఏఈ అజయ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు కందాల రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాజీ వార్డు మెంబర్ పెద్దపులి శ్రీను,రేఖ శ్రీనివాస్, గడ్డం దామోదర్‌రెడ్డి, వడ్లకొండ.బాబు, పులుసు మల్లేష్, ఓరా బాబు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేఖ ప్రవీణ్ కుమార్.రేఖ నరేష్. బోడపట్ల ఏకస్వామి, బింగిఅశోక్,బైరోజు నాగేంద్రచారి పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

-ఏపీవో ఎస్ మంగమ్మ

నవతెలంగాణ-మరిపెడ



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం మరిపెడ మండల కేంద్రంలో నేడు నిర్వహిస్తున్నట్లు అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ మంగమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 ఏప్రిల్, 2024 మార్చి వరకు జరిగిన ఉపాధి పనుల సామాజిక తనిఖీ గ్రామ సభలు ముగించుకొని మండలస్థాయి సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కావున ఉపాధి కూలీల కు అభ్యంతరాలు ఏమైనా ఉంటే సభలో పాల్గొని తెలుపవచ్చు అన్నారు.



'తాళ్లూరి' పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నర్సయ్య 11వ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తాళ్లూరి నరసింహరావు అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం చేసిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి కోరారు. నర్సయ్య వర్ధంతిని బుద్దారం క్రాస్ రోడ్డులో నర్సయ్య స్థూపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల నాయకులు భాగం లోకేశ్వరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ ఉన్నతవర్గంలో జన్మించిన నర్సయ్య బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు కృషి చేశారని చెప్పారు.ఎన్నో ఆటంకాలు,ఇబ్బందులు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని తుదిశ్వాస వరకూ ఎర్ర జెండా ను వీడలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అంబటి వీరస్వామి, బొబ్బా ఉపేందర్, సింగం వెంకటేశ్వర్లు, బట్టు లక్ష్మయ్య, నంద్యా మోహన్, వశ్య, రమేష్, రాము, బిక్షం, రామయ్య, మల్లయ్య సర్వర్, ప్రవీణ్, కోటయ్య,ఎస్ నాగరాజు, సెంట్రింగ్ వెంకట్ నారాయణ, వెంకన్న,నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి పైప్‌లైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గంధంపల్లి, కొత్తపేట మంచినీటి పైపులైన్‌ను బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఆ గ్రామంలో నీటి సమస్య గురించి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే పైపులైన్ మంజూరు చేసి పని త్వరగా పూర్తి చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడియాల వెంకటరామయ్య, కారుబోతుల రామ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, రవి, గట్టు శీను, అన్నపూర్ణ, చల్ల సురేష్, బోడా సాయి, సత్యం, దేశిని రాంబాబు, అశోక్ రెడ్డి, భూక్య శీను, సంతోష్, పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

నవతెలంగాణ పెద్దవంగర



దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని చిట్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్రోజు విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం పాఠశాల పదో తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూర్ అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి తన సొంత ఖర్చులతో రూ.10వేలు విలువచేసే స్టడీ చైర్స్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు దాతలు తోడ్పాటు అందంచడం చాలా సంతోషకరమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటిని సాధించేఖవ చదువును కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ తరుణి సభ్యులు ఉమాదేవి, రజిత, శైలజ, ఉపాధ్యాయులు రమేష్, కోటేశ్వర్, సురేందర్, ప్రభాకర్, యుగంధర్, మల్లేష్, రమేష్, కరుణ, యాకన్న విద్యార్థులు పాల్గొన్నారు.

మూడో రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం..

మానుకోట రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేత

వాహనాల రాకపోకలు నిలిపివేత

ప్రత్యామ్నాయం చూపని అధికారులు

రైల్వే గేటు వద్ద పెరిగిన రద్దీ

అండర్ పాసులు మరమ్మతు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం పాత బజారు కొత్త బజారు జంట పట్టణాలకు మధ్యలో అనుసంధానంగా ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిని రైల్వే శాఖ అధికారులు మంగళవారం మధ్యాహ్నం మూసివేశారు. కాజీపేట జంక్షన్ నుంచి విజయవాడ జంక్షన్ వరకు రైల్వే ట్రాక్ వెంట కొనసాగుతున్న మూడో ట్రాక్ నిర్మాణ పనుల కోసం ఈ అండర్ బ్రిడ్జిని మూసి వేస్తున్నట్లు అధికారులు గత వారం రోజుల క్రితం ప్రకటించారు. అండర్ బ్రిడ్జి వద్ద రెండు వైపులా భారీ కేడ్లను అడ్డంగా పెట్టి దారి క్లోజ్ చేశారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు అండర్ బ్రిడ్జి నుంచి తాత్కాలికంగా వాహనాల రాకపోకలను నిషేధిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులకు ప్రత్యామ్నాయం చూపకుండా బ్రిడ్జి మూసివేయడం పట్ల పట్టణ ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. లక్ష జనాభా ఉన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అండర్ బ్రిడ్జి నుంచి రోజు అటు ఇటు వైపు సుమారు 20నుంచి 30వేల వాహనాలు తిరుగుతూ ఉంటాయని, పట్టణానికి వచ్చిన వారు పాత బజార్ నుండి కొత్త బజారుకు, కొత్త బజారు నుంచి పాత బజారుకు వెళ్లడానికి ద్విచక్ర, కారు, ఆటో, ట్రాక్టర్ జీపు వాహనదారులు పాదచార్లు ఈ అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లాల్సి ఉంటుంది. లేదంటే తూర్పు వైపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్‌ఓబి ఎక్కి వెళ్లాల్సి ఉంటుంది. లేదంటే పడమర వైపు మూడు కిలోమీటర్లు వెళ్లి రైల్వే గేట్ నుండి వెళ్లాల్సి ఉంటుంది. బ్రిడ్జి మూసి వేయడంతో వృద్ధులు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. నడుచుకుంటూ వెళ్లే వృద్ధులకు ఈ బ్రిడ్జి అనుసంధానంగా ఉంటుంది. పాదచారులు తప్పనిసరి పరిస్థితిలో రైల్వే స్టేషన్ నుండి వెళ్లాల్సి ఉంటుంది. రైల్వే స్టేషన్లో ఓవర్ బ్రిడ్జి ఎక్కి దిగడం వృద్ధులకు సాధ్యం కాని పని. ఒకవేళ రైల్వేస్టేషన్ నుంచి వెళ్లాలన్న అక్కడ ప్లాట్ ఫారమ్ టికెట్ లేనందువల్ల టీసిలు జరిమానా విధించే అవకాశం లేకపోలేదు. ప్రజలకు పాదచర్లకు వాహనదారులకు



ప్రత్యామ్నాయని చూపకుండా రైల్వే బ్రిడ్జి మూసివేయడం పట్ల ప్రజల నుంచి వాహనదాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతుంది ఆఫీసర్స్ క్లబ్ వద్ద ఉన్న రైల్వే గేటు ప్రతినిత్యం వేసి ఉండడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ నియంత్రించేటప్పుడు ప్రత్యామ్నాయ వనరులు చూపాలని పట్టణవాసులు కోరుతున్నారు.

రైల్వే గేటు అండర్ పాస్‌లను పునరుద్ధరించాలి



మహబూబాబాద్ పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జిని మూసి వేయడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వెంటనే కురవి వెళ్లే రహదారి వద్ద మూసివేసిన రైల్వే గేటును తెరిచి పునరుద్ధరించాలి. వాహనాల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతించాలి. అనంతరం రహదారిలో ఉన్న అండర్ బ్రిడ్జిని మరమతు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. సిగ్నల్ కాలనీ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జిని కూడా మరమ్మతు చేసి వినియోగంలోకి చేసినట్లయితే ద్విచక్ర వాహనదారులకు, చిన్నవాహనాలకు ప్రజల రాకపోకలకు కొంత వెసులుబాటు కలుగుతుంది.

సాదుల శ్రీనివాస్ (సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి)

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ అధ్యక్షతన బుధవారం జరిగిన మహబూబాబాద్ పట్టణ నాలుగో మహాసభలో రాజు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. విద్యలో మతోన్మాద భావాజాలన్నీ ప్రేరేపించేలా కుట్రలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారథిన పట్ల చిన్నచూపు చూస్తుందని అన్నారు.. కనీసం తెలంగాణ



రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గుగులోత్ సూర్యప్రకాష్, జిల్లా నాయకులు రాజేష్, రాకేష్, సంజయ్ ,రాకేష్, మహేష్ వినోద్ పాల్గొన్నారు.

ఓవర్ లోడ్‌తో ప్రయాణించొద్దు

ఎంవీఐ సాయిచరణ్

నవతెలంగాణ మహబూబాబాద్

క్యాబ్‌లు, డీసీఎంలలో ఓవర్‌లోడ్‌తో ప్రయాణం ప్రమాదకరమని, ఓవర్ లోడ్‌తో వెళ్లొదని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ సూచించారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని కురవి గేట్ వద్ద క్యాబ్స్ అండ్ డీసీఎం అసోసియేషన్ మహబూబాబాద్ వద్ద డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్, పొగ మంచులో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఓవర్లోడ్ వలన జరిగే ప్రమాదాలు, వాహనాలకు ఉండాల్సిన పాత్రలు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించాల్సిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, జాతీయ రోడ్డు భద్రత



మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయిచరణ్, వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డీసీఎం క్యాబ్స్ మోటార్ యూనియన్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాదారులు బట్ట సంచులను ప్రోత్సహించాలి

మున్సిపల్ కమిషనర్ పి శాంతికుమార్

నిషేధిత ప్లాస్టిక్ కర్లను విక్రయిస్తున్న షాపులకు జరిమానా

నవతెలంగాణ-తొర్రూరు

ప్లాస్టిక్‌పై సమరం సాగించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. బుధవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలలో సోదాలు నిర్వహించి యజమానులకు సుమారుగా రూ.4వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జులై ఒకటో తారీకు 2022 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తులపై కేంద్రం నిషేధం విధించిన విషయం తెలిసిందేనని, భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు, గ్లాసులు, ప్లేట్లు, ఇయర్ బర్డ్స్ వాడిన, నిలువచేసిన, దిగుమతి చేసుకున్న, పంపిణీ చేసిన రూపాయలు వెయ్యి నుండి 25వేల రూపాయల వరకు జరిమానాలు విధిస్తామన్నారు. షాపు లైసెన్సులు రద్దు చేయబడుతాయని హెచ్చరించారు.



దుకాణ యజమానులు తడి, పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, వార్డ్ ఆఫీసర్ కిరణ్, బిల్ కలెక్టర్ వెంకన్న, ముస్తఫా,సిబ్బంది నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్‌అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

నవతెలంగాణ-గార్ల

మండలంలో 16వ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో భాగంగా స్థానిక ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజా నివేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సామాజిక తనిఖీ ప్రిసైడింగ్ అధికారి మధుసూదన్‌రాజు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని అధికారులు, సిబ్బంది పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఉపాధి హామీ కార్డులు ఇవ్వడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని ఆదేశించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1 ఏప్రిల్ 2023 నుండి 31 మార్చి 2024 వరకు జరిగిన పనుల తనిఖీలో భాగంగా మొత్తం 5కోట్ల నలభై ఒక్క లక్షల, 92వేల రూపాయల పనులు చేపట్టినట్లు తనిఖీ బృందం తెలిపారు. ఈ నెల 17 నుంచి 28వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామసభల్లో వచ్చిన అంశాలను మాస్టర్లలో తేడాలను, పనుల నాణ్యతను, మొక్కలు నాటడంలో లోపాలు తదితర అంశాలను ప్రజా



వేదికలో చదివి వినిపించారు. కాగా మొత్తం 3లక్షల,యాభై మూడు వేల రూపాయల నిధులను రికవరీ చేయాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఆయా గ్రామాలకు చెందిన మాస్టర్లలో, ఎంపీలలో జరిగిన పొరపాట్లను సరిచేసుకోవాలని సంబంధిత ఎఫ్ఏ, టిఏలకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అంబర్స్‌మెంట్ అధికారి ఆదామ్,విజిలెన్స్ అధికారి యాకూబ్,ఏపీఓ సజన్ స్వరూప్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

వంద విజయాల ఇస్రోకు వందనం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం

రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

వంద విజయాల ఇస్రోకు వందనం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. బుధవారం ఇస్రో ప్రయోగించిన రాకెట్ విజయవంతం అయిన దరిమిలా స్థానిక పాఠశాలలలో సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో శంతన్ రామరాజు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఇస్రో విజయం దేశానికి గర్వకారణమన్నారు. నలభై కిలోల బరువుగల ఉపగ్రహంతో మొదలై బుధవారం నాలుగువేల టన్నుల బరువున్న ఉపగ్రహాలను నింగిలోకి పంపే స్థాయికి చేరుకున్న ఘనత మన ఇస్రోదన్నారు. 1975లో ఆర్యభట్ట నుండి ఈరోజు ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ ఎఫ్5రాకెట్ ప్రయోగంతో కొత్త చరిత్ర మొదలైందన్నారు. 2017లో పిఎసెల్వి రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలను ఒకేసారి విజయవంతంగా ప్రయోగించి అమెరికా, రష్యా, చైనా దేశాలకు సవాల్ విసిరిందన్నారు. ప్రపంచం నివ్వరపోయేలా అంగారక దక్షిణ ధృవంపై ఉపగ్రహాన్ని దించడమే కాకుండా రానున్న రోజుల్లో చంద్రునిపై కాలుమోపే లక్ష్యం వైపు దూసుకెళ్తున్న ఇస్రోకు అభినందనలు తెలిపారు. ఇస్రో విజయాల స్ఫూర్తితో విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిళ్లు, ఇతర వస్తువులు తయారుచేసి మానుకోటకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రీనాగోపికృష్ణ, రజితామాధవ్, గంగాధరి బాలరాజు, రఘు, హరిప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



'చిక్కాల సతీష్' సేవలు స్ఫూర్తిదాయకం

చిట్యాల కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్‌కుమార్

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రామచంద్రు తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిక్కాల సతీష్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం అర్రోజు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం సతీష్ తన సొంత ఖర్చులతో చిన్నవంగర ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.7వేలు విలువ చేసే రెండు గ్రీన్ బోర్డులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవదాస్‌తో కలిసి మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు ఆయన సుధీర్ఘ కాలంగా చేయూతను అందిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సేవా ధృక్పథాన్ని కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నేడు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. మన ఊరు-మన పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి సతీష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాలను నివారించాలి

తొర్రూర్ డీఎస్పీ కె కృష్ణ కిషోర్

నవతెలంగాణ-మరిపెడ

రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ప్రమాదాలను నివారించాలని ప్రతి ఒక్కరూ ఎలిమెంట్ లేకుండా వాహనం నడపకూడదని కృష్ణకిషోర్ అన్నారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కార్గిల్ సెంటర్ నుండి రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల గురించి తెలియజేసే స్టిక్కర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూరోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి బైక్ ర్యాలీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి ప్రయాణించాలన్నారు. సెల్ ఫోన్ తో డ్రైవింగ్ చేయకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, త్రిబుల్ రైడ్ చేయకూడదని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మరిపెడ రాజ్‌కుమార్, ఎస్సైలు సతీష్, సంతోష్, సిరోల్ ఎస్సై నాగేష్, పోలీస్ సిబ్బంది వాహనదారులు ఉన్నారు.

నల్లు పద్మకు ఘన నివాళి

శ్రీకాంత్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం బురహానపురం గ్రామంలో నల్లు శ్రీకాంత్‌రెడ్డి తల్లి పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ సహాయం సత్యనారాయణరెడ్డి బుధవారం పరామర్శించారు. అనంతరం పద్మ మృతి పట్ల నివాళ్లర్పించారు. ఆయన వెంట రామ సహాయం ఆనందరెడ్డి, అంజిత్‌రెడ్డి, సీత అంజి, గుండెపూడి భగవంతుయ్య, తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వేస్లీ

ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షనీయం : కేవీపీఎస్

నవతెలంగాణ-మహదేవపూర్

కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన జాన్ వేస్లీని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షనీయమని కేవీపీస్ మండల నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి పాగె సంతోష్, మండల అధ్యక్షులు పాగె పొట్టయ్య అన్నారు. బుధవారం పలిమెల మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర చరిత్రలో కార్యదర్శి పదవి దళితుడికి దక్కడం విశేషమని అన్నారు. మూడు దశబ్దాలుగా వివిధ హెూదాల్లో పని చేసిన అనుభవం ఉందన్నారు. వామపక్ష విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షితులైన జాన్ వెస్లీ డివైఎఫ్ఐ, కేవీపీఎస్, పీడీఎస్‌యూ, తదితరుల సంఘాలలో పని చేసినట్టు గుర్తు చేశారు. ఈనెల 25 నుండి జరిగిన సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలలో సంగారెడ్డి వేదికగా చివరి రోజు జాన్ వెస్లీని రాష్ట్ర కార్యదర్శిగా ప్రకటించినట్టు తెలిపారు. వెస్లీ నేతృత్వంలోని కేవీపీఎస్ పోరాట ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పడిందని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలైందని గుర్తుచేశారు. వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన వెస్లీ భవిష్యత్తులో ప్రజా సమస్యలపై నిరంతర పోరాట చేయాలని ఆకాంక్షించారు. తమ మండలంలోని ప్రజా సమస్యలపై వివరిస్తామని అన్నారు.

ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలు కావొద్దు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

సైబర్ నెరగాళ్ల రహస్యంగా ఇంటర్నెట్‌లో ప్రవేశపెట్టే ఆన్‌లైన గ్రేమ్స్‌కు యువత బానిసలు కావొద్దని ఎస్సై తాజొద్దిన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్నెట్, మొబైల్స్‌లో వచ్చే గేమ్ లింక్‌లను ఓపెన్ చేసి డబ్బును పొగొటుకోవద్దు అన్నారు. ధూమపానం, మధ్యపానం ఎంత ప్రమాదమో అంతేకంటే ఆన్‌లైన్ గేమ్స్ అత్యంతప్రమాదకరమని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ఈజీ మనీ గురించి నమ్మి మోసపోవద్దన్నారు. అపరచితుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే సైబర్ హెల్ప్ లైన్ 1930 సంప్రదించాలన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీఎం రేవంత్ రెడ్డితోపాటు దావోస్ సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగించుకుని రూ.1.79లక్షల కోట్లు పెట్టుబడులు సాధించి తీసుకు వచ్చిన విషయం విధితమే. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ బుధవారం హైదరాబాద్ మినిస్టర్ క్వాటర్స్‌లో వారిని కలిసి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఎడ్లపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య ఉన్నారు.

మాజీ సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,ప్రస్తుత మాజీ సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్-శైలజ దంపతులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను, రాబోయే స్థానిక ఎన్నికల్లో వియజం సాధించడంపై వ్యూహమైన చర్చలు చేసినట్లుగా సమాచారం.

బండి సంజయ్ వ్యాఖ్యలు సరికావు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ మెంబర్ నరేందర్

నవతెలంగాణ-మంగపేట

ప్రజా యుద్ధ నౌక, ప్రజా గాయకుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరికావని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో కలం పట్టి గలం విప్పి పోరు సలిపిన గద్దర్ ప్రజా సేవకుడని అన్నారు. వ్యక్తిగత కక్ష్యతోనే బండి సంజయ్ కళాకారునికి గౌరవం దక్కకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన గలంతో యావత్ తెలంగాణ స్థితి గతులను బాధలను బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసిన గద్దర్ ది ఒక చరిత్ర అని పేర్కొన్నారు. గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వడంలో తప్పేముందని, ప్రభుత్వం కూడా అవార్డును ప్రకటించి గద్దర్ త్యాగాలకు తగిన గుర్తింపు ఇవ్వాలని నరేందర్ కోరారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బెగుళూరులో ఐకేపీఎస్ ఆవరణలో నేటి నుండి రెండు రోజుల పాటు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బెగుళూర్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యూత్ క్లబ్బు అధ్యక్షులు చల్లా దీపక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధి 18 నుండి 29 ఏండ్ల లోపు ఆసక్తిగల యువత పాల్గొనాలని, గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, జ్ఞాపికలు అందించడం జరుగుతుందన్నారు. పేర్లు నమోదు కోసం జిల్లా యూత్ క్లబ్ అధ్యక్షుడు చల్ల దీపక్ 7569768191 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మాజీ జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-చిట్యాల

మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబాలను మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ పరామర్శిం చారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ కుమార్తె నవ్య దశదిన కర్మలో పాల్గొన్నారు. ఇటీవల చనిపోయిన సామల జగన్నాథం కుటుంబాన్ని, తిర్మలాపూర్ నాగిరెడ్డి కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, మాజీ ఎంపీటీసీ జంబల తిరుపతి భద్రయ్య, సమ్మయ్య, కుమారస్వామి, ప్రశాంత్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎస్ఐ రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం



కష్టపడి చదివి 10వతరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య జన్మదినం సందర్భంగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బాగాంధీ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరగాలని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ పాఠశాల ఎస్ఓ లావణ్య, ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కే భరత్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామిగౌడ్, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలి

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్

నవతెలంగాణ-రేగొండ



జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు. ఫిబ్రవరి 2న వరంగల్ నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ జయశంకర్ సార్ ప్రాంగణంలో ముదిరాజ్ మహాసభ జరగనుండగా బుధవారం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ కూడలి వద్ద జిల్లా అధ్యక్షుడు మారబోయిన ధనంజయ ఆధ్వర్యంలో హలో ముదిరాజ్- చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ "స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలన్నారు. బీసీల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం ప్రవేశపెట్టాలని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని, చేతివృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని అన్నారు. వరంగల్‌లో జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు ముదిరాజులంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. అర్బన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్, ముదిరాజ్ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు నిమ్మల రాజు,యూత్ ఉపాధ్యక్షులు పరిష సురేష్, కొత్తపల్లిగోరి మండల అధ్యక్షులు బమ్మ తిరుపతి, యూత్ అధ్యక్షులు దండబోయిన సంతోష్, రేగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జం ప్రవీణ్, సాదు నగేష్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్‌లు బండి భద్రయ్య, బోయిని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా పర్ష సురేష్

నవతెలంగాణ-రేగొండ



ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా పర్శ సురేష్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. తిరుమలగిరి గ్రామానికి చెందిన పర్ష సురేష్‌ను జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ప్రకటించి నియామక పత్రాన్ని సురేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పర్ష సురేష్ మాట్లాడుతూ ముది రాజ్‌ల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, తిరుమలగిరి, మాజీ ఎంపీటీసీ గంట గోపాల్, జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయకు, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బమ్మ తిరుపతి, నిమ్మల రాజు, రుద్రవీణ సాంబయ్య, ఈర్ల స్వామి, ఈర్ల అనిల్, జంగిటి సుధాకర్, మోటం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పైండ్ల మల్లయ్య3 వ వర్ధంతి

నవతెలంగాణ-రేగొండ



గోరుకొత్తపల్లి మండలం చిన్నకోడపాక గ్రామంలో బుధవారం సీపీఐ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పైండ్ల మల్లయ్య 3వ వర్ధంతి వేడుకలను సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ హాజరై మల్లయ్య స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. పార్టీకి మల్లయ్య చేసిన సేవలు మరువలేనివని ఆయన సేవలు గుర్తు చేస్తూ కొనియాడారు. సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటి చంద్రమౌళి, కుమార్ రెడ్డి , సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి శాంతి కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు రాజేందర్, సీపీఐ రేగొండ మండలం కార్యదర్శి పెంట రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కనకం రమేష్, యూత్ నాయకులు బండారి రవి, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల సారయ్య, మార్క రామన్న, చంద్రమౌళి, భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్, ఏఐటీయూసీ భూపాలపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి క్యాతరాజు సతీష్ , తదితరులు పాల్గొన్నారు.



'బీఎస్పీతోనే సాధ్యం'

నవతెలంగాణ-వెంకటాపురం

ఆదివాసీలకు స్వయంపాలన బీఎస్పీతోనే సాధ్యం అని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి శివకుమార్ అన్నారు. బుధవారం అలుబాకలో పార్టీ మండల అదనపు ఇన్‌చార్జి కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. వెంకటాపురం మండలం అధ్యక్షుడిగా సొల్లేటి గణేష్ చారిని పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్య క్షులు కొండా చరణ్ నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా కంటి నేత్రానంద్, ప్రధాన కా ర్యదర్శిగా సువ్వా వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి జనగాం కేశవ్, చర్ల మండల ఉపాధ్యక్షులు మోహన్ పాల్గొన్నారు.

గిరిజనేతరుల ఎంపిక చట్ట విరుద్ధం : ఆదివాసిసేన

నవతెలంగాణ-మంగపేట

ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాలకు గిరిజనేతరులను ఎంపిక చేయడం చట్ట విరుద్ధమని ఆదివాసీ సేన ములుగు డివిజన్ అధ్యక్షుడు పోలబోయిన ఆదినారాయణ అన్నాడు. బుధవారం ఆదివాసి సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను కో కన్వీనర్ పీరీల భాస్కర్ ఆధ్వర్యంలో ఆదినారాయణ తహసిల్దార్ తోట రవీందర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ పెసా చట్టం పాటించకుండా జనవరి 21 నుండి 24 వరకు ప్రజాపాలన పేరిట సాదారణ గ్రామసభలలో ప్రచురించిన జాబితాలలో గిరిజనేతరుల పేర్లు ఉన్నాయని అన్నారు. తాము జిల్లా కలెక్టర్, ఐటీడిఏ పీఓతో పాటు స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక అనేది పేసా చట్టంకు లోబడి జరగాలన్నారు. కానీ, అందుకు విరుద్ధంగా అనర్హత కలిగిన గిరిజనేతరులను ఎంపిక చేసినట్టు చెప్పారు. ఇకనైనా పాలక ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పథకాల అమలు విషయంలో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగా కార్యాచరణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ములుగు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

30న పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-గణపురం

ఈనెల 30న అప్పయ్యపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్స వం వేడుకలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణస్వామి తెలిపారు. అంటరానితనం నిర్మూలన, ఎస్సీ ఎస్టీల పై దాడులు వాటి నివారణ కమిటీ గ్రామస్థాయిలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతితులు ఎస్సీ, ఎస్టీలు హాజరు కావాలన్నారు.



‘ఉపాధి’లో పొలంబాట

రైతుల పనులకు ప్రాధాన్యం
మార్చినెలాఖరులోగా పూర్తికి కసరత్తు
తొలగనున్న రైతుల ఇబ్బందులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీలో రైతుల పొలాల్లోని బాటలను అభివృద్ధి చేసేందుకు గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీంతో ఏళ్లుగా పొలాల్లో రాకపోకలకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీరనున్నాయి. గతంలో నక్ష బాటలు, పూర్వ కాలం నుంచి బండ్ల బాటలు ఉన్న ప్రాంతాల్లో రహదారులను బాగు చేయగా.. తాజాగా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. మార్చి నెలాఖరులోగా ఈ పనులు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది. వీటిలో జలసంరక్షణ పనులతోపాటు రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఉన్న కాలినడక బాటలను బాగు చేసేందుకు చర్యలు చేపట్టారు. రైతుల పొలాల మధ్య ఉన్న కాలిబాటలను దారులుగా మార్చేందుకు ఉపాధిహామీలో కొంత మేర నిధులు కేటాయించనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఆ నిధులతో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు మండలంలో రైతుల అంగీకారం మేరకు పనులు చేపట్టనున్నారు.

రైతులకు ఉపయోగపడేలా...

రైతులకు ఉపయోగపడేలా పశువుల షెడ్లు, అజోల్లా పెంపకం, వర్మీ కంపోస్టు తయారీ పనులు జలనిధి ద్వారా చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడుగుంతలు, వ్యవసాయబావులు, వర్షం నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు చేపట్టనున్నారు. పొలాల బాటల అభివ ద్ధి కోసం ప్రతీ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు వెచ్చించనున్నారు. తమ ఆవాసాల నుంచి పొలాలకు చేరేందుకు రైతులు సరైన రోడ్లు లేక ఒడ్డు, గట్ల మధ్య నడిచి వెళ్లేందుకు ఇబ్బంది పడు తున్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందు లు, బోరు మోటార్లు, పైపులు తదితర సామగ్రిని మోసుకెళ్లేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వారి కష్టాలు వర?ణాతీతం. ప్రభు త్వం పొలాలకు బాటాలు బాగు చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

సద్వినియోగం చేసుకోవాలి : గిరి హరీష్, ఉపాధిహామీ ఏపీఓ

ప్రభుత్వ నిర్ణయంతో కాళీ బాటలో పొలాలకు వెళ్లే రైతుల ఇబ్బందులు తీరుతాయి. పొలాల మధ్య నుంచి తమ బావుల వద్దకు వెళ్లే రైతుల అంగీకారంతో పనులు చేపడుతాం.రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. మండలంలో మొత్తం గ్రామాలు 15 ఉన్నాయి. జాబ్ కార్డులు 8,482 ఉండగా కూలీలు 18,870మంది ఉన్నారు. 17,97,18 పని దినాలు చేశారు.



ఫిబ్రవరి 7న మహా ప్రదర్శన

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న నిర్వహించే చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకలు మహా ప్రదర్శనకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్‌మాదిగ పిలుపునిచ్చారు. కాళేశ్వరంలోని ప్రధాన కూడలిలో బుధవారం డప్పు మోగిస్తూ ప్రదర్శన చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు జిల్లేల నాగరాజు, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, వేమునూరు జక్కయ్య, మోతే సమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్, మండల యువసేన అధ్యక్షులు మంతెన రవితేజ, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గణపతి, తదితరులు పాల్గొన్నారు.

కళకళలాడిన కాళేశ్వరం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో బుధవారం మౌని అమావాస్య సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ని అధిక సంఖ్యలో ప్రజలు దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో సందర్శకులు తరలొచ్చారు. ముందుగా గోదావరి నదిలో పుణ్యాస్నానాలు ఆచరించి అనంతరం దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో ఎస్ మహేష్ తెలిపారు.

వరి పంటలో మొగి తెగులు ఉధృతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలవ్యాప్తంగా వరి పంటను ప్రస్తుతం మొగి తెగులు ఆశించి రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. నాటు వేసిన పది రోజుల నుండి ఈ తెగులు లక్షణాలు కనిపిస్తూ వరి పంటను ఎదగకుండా పిలకలు చనిపోతున్నాయని రైతులు తెలుపుతున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 7వేలకు పైగా ఎకరాల్లో రబీలో రైతులు వరి పంట సాగు చేస్తున్నారు. దాదాపు 75శాతం వరి నాట్లు పూర్తి అయ్యాయి. వాగులు, బోర్ల కింద సుమారు నాట్లు పూర్తి నెల రోజుల పైనే అవుతుంది. లక్నవరం చెరువు ఆయకట్టు కింద నరసింహుల, శ్రీరాంపతి కాలువ యాసంగి సాగుకు అనుమతించారు. సుమారు 4,500 ఎకరాల్లో లక్నవరం ఆయకట్టు కింద వరి సాగవుతోంది. నాటిన పది రోజుల నుండి 15 రోజుల వ్యవధిలో స్టెమ్ బోరర్ ఉధ తి నివారణకు గుళికలు ఎకరానికి నాలుగు నుండి ఏడు కిలోల వరకు రకరకాల గత అనుభవం నుండి ఆలోచించి రైతులు వినియోగిస్తున్నారు. 15 నుండి 20 రోజుల వ్యవధిలో మరికొంతమంది రైతులు తెగులు నివారణ కోసం పురుగు మందులు పిచికారి చేస్తున్నారు. స్ప్రే చేసిన తరువాత ఉధృతి తగ్గినట్టే తగ్గి మళ్లీ కనిపించడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో దిగుబడి సరిగా రాక నష్టపోయామని యాసంగిలో పంటలు మంచిగా పండి దిగుబడి వస్తుందని ఆశిస్తుంటే స్టెమ్ బోరర్ తెగులు ఆశించి పంట ఎదుగుదలను సక్రమంగా ఎదగకుండా చేస్తోందని ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక దశలు పిలుకలు వస్తేనే దుబ్బు చేసి దిగుబడి వస్తుంది. ప్రాథమిక దశలో వరి దెబ్బతింటే నష్టమని రైతులు అభిప్రాయపడుతున్నారు.

పరిష్కారం చూపించాలి : సారయ్య, రైతు మొద్దులగూడెం



వరి పంటలో ఆశించిన మొగి తెగులు నివారణకు గుళికలు, పిచికారి విధానంలో అవలంభించిన ఆశించిన స్థాయిలో ఫలితం లేకపోయింది. తగ్గినట్టే తగ్గి మళ్లీ కని పించడం వల్ల ఆందోళన చెందుతున్నాం. ఈ తెగులు నివారణకు సరియైన నివారణ పరిష్కారం చూపించాలి. ప్రతి సంవత్సరం ఈ తెగులు ఉధృతి విస్తృతంగా ఉండటం వల్ల రైతాంగం నష్టపోతుంది.

వేప నూనెతో నివారించొచ్చు



సాధారణంగా వరి పొలంలో మొగి తెగులు నివారణకు రైతులు వేప నూనె వినియోగంతో ఉద తి నివారించుకొనవచ్చు, మొగి పురుగులో రెసిడెన్స్ పవర్ తట్టుకునే శక్తి పెరగడం వల్ల పురుగు మందుల పిచికారి వల్ల స్వల్పంగా తగ్గి మళ్లీ కనిపిస్తుంది, గుళికలు మరియు పురుగుమందుల పిచికారి సమయంలో లిటర్ నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున 3000 పిపిఎం సామర్థ్యం కలిగిన వేప నూనెను వినియోగించి తెగులు ఉధ తిని నివారించుకోవచ్చు. నివారణ కొరకు సమీపంలో ఉన్న మా క్షేత్రస్థయి సిబ్బంది సలహాలు సూచనలను పాటించిగలరు.

–కె జితేందర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి

గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై అనుచిత కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదని మాల మహానాడు మండల కమిటీ అధ్యక్షుడు పసుల పోచయ్య తెలిపారు బుధవారం మండలంలోని కొయ్యూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వమని, వామపక్ష తీవ్రవాదని అనడం దుర్మార్గపు చర్య అన్నారు. గద్దర్ యవ్వనం నుండి ప్రజా పక్షం వైపు నిలబడి అనగారిన వర్గాల కోసం పో రాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత గద్దర్‌దేనని అన్నారు. ఇప్పటికైనా బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. జిల్లా కో కన్వీనర్ గడ్డం ముత్తయ్య, మండల కో కన్వీనర్ వేల్పుల పోచయ్య, గడ్డం పోచయ్య, నారా రాజేష్ ఎడ్ల సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకుడు తాజొద్దీన్ పాల్గొన్నారు.

పద్మశ్రీ ఇవ్వమనడం అవివేకం : యువైఏప్ఐ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా యుద్ధనౌక, ప్రజాకవి, ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన యోధుడు గద్దర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ పద్మశ్రీ అవార్డు ఇవ్వమని మాట్లాడడం అవివేకమని యువైఏప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పద్మశ్రీ అవార్డు గద్దర్‌కు చిన్నదేనని అన్నారు. ఎంతోమంది పీడిత ప్రజల హక్కుల కోసం ఉద్య మించి, చావుకు సైతం ఎదురొడ్డి పోరాడిన యోధుడు గద్దర్ అ న్నారు. అలాంటి వ్యక్తి పోలీసులను, ఆర్ ఎస్ఎస్ కార్యకర్తలను చంపాడని అతడికి పద్మశ్రీ అవార్డు ఇవ్వమంటూ కేంద్ర మంత్రి మాట్లాడిన తీరు తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



ఫైనాన్స్ ఛైర్మన్‌ను కలిసిన బీసీ సంఘం నాయకుడు సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఫైనాన్స్ ఛైర్మన్ సిసిసిల్ల రాజయ్యను బుధవారం హైదరాబాద్‌లో జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాల సమస్యలపై, వారి అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులపై మాట్లాడిన నేపథ్యంలో ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు సమ్మయ్య వివరించారు.

ఆత్మీయతకు దూరం ?



ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు .ఉపాధి’ లింకు
20 పనిదినాల నిబంధనతో
అర్హత కోల్పోతున్న పేదలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూమి లేని పేదలకు సైతం రైతు భరోసా తరహాలో ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇందుకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో తప్పని సరిగా 20 రోజుల పాటు ఉపాధి హామీ కింద పని చేసిన వారిదే అర్హులుగా గుర్తించాలని అధికారులను నిర్దేశించింది. ఈ నిబంధనతో మండలంలో చాలామంది భూమి లేని నిరుపేదలు నష్టపోతున్నారు. మండల వ్యాప్తంగా 2 వేలకు పైగా కుటుంబాలకు ఎలాంటి భూములు లేకుండా ఉన్నారు. ఆత్మీయ భరోసాను మాత్రం 1,173 మందిని గుర్తించారు. వీరందరికీ నిత్యం కూలీ పనులు చేస్తేనే పూట గడుస్తోంది. ఇందులో చాలా మంది నిత్యం అడ్డా మీది కూలీలుగా పని చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉపాధి కూలీ కన్నా ఇతర పనులకు వెళ్తే రెట్టింపు స్థాయిలో కూలీ వస్తుండటంతో పెద్దగా ఉపాధి పనుల వైపు ఆసక్తి చూపడం లేదు. ఉపాధి హామీ కింద రోజుకు రూ.250 వరకే ప్రభుత్వం ఇస్తుండగా అది కూడా పక్షం, నెల రోజుల తర్వాత బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఇతర వ్యవసాయ పనులకు వెళ్తే రోజుకు రూ.800 నుంచి 1000 వరకు వస్తుండటంతో బతుకుదెరువు కోసం ఎక్కువగా వ్యవసాయ పనుల వెళ్ళాల్సి వస్తోంది. దీంతో మండలంలో అధిక శాతం మంది పేదలు ఈ పథకానికి దూరం అవుతున్నారు.

మండలంలో 20,678 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు ఉండగా మొత్తం 10,897 వరకు పటుంబాలు ఉన్నాయి. వీరిలో గుంట భూమి కూడా లేని విరుపేదలు మండలవ్యాప్తంగా 2 వేలకు పైగా కుటుంబాలు ఉంటే, ఆత్మీయ భరోసా కింద అర్హులుగా మాత్రం 1,173 మందిని గుర్తించారు. వాస్తవానికి ఇంకా సుమారు 800 పైగా కుటుంబాలు అర్హులైనప్పటికి ప్రభుత్వం విధించిన నిబంధనల కారణంగా ఈ పథకాన్ని అందుకోలేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా రూ.12 వేలు ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించడంతో తనకు ఆర్థిక సాయం అందుతుందని నిరుపేదలు ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ 2023-24లో కనీసం 20 రోజుల పాటు ఉపాధిలో పనులు చేయాలన్న నిబంధనతో వందలాది మంది ఈ పథకానికి దూరమయ్యారు. ప్రభుత్వం 20 రోజుల పాటు ఉపాది పనులు చేస్తేనే అర్హులనే ఎత్తివేయాలని కోరు తున్నారు. ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. గ్రామ స భలకు వచ్చిన అధికారులను సైతం దరఖాస్తుదారులు ప్రశ్నించారు.



జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన డైరీ ఆవిష్కరణ

పాల్గొన్న అదనపు కలెక్టర్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సివిల్ సప్లై మహేందర్ జి, సివిల్ సప్లై డిఎం రాంపతి చేతుల మీదుగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని బుధవారం ఆవిష్కరించారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్, ఉపాధ్యక్షులు అక్కల ర ఘోత్తం, రైస్ మిల్లర్లు రేపాల సత్యం, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ములుగు జిల్లా రైస్ మిల్లర్లకు శుభాకాంక్షలు తెలిపారు.



ఇందారపు వంశీకృష్ణకు ఘన నివాళి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ఓసీపీలో ఏఎమ్మార్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఇందారపు వంశీ కృష్ణ ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు బుధవారం నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. వంశీకృష్ణ ఏఎమ్మార్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికునిగా పని చేసేవాడని, ఐదు రోజుల క్రితం మరణించడం తీరని లోటు అన్నారు. సామాజిక కార్యాకర్తగా, బూడిద దుర్గ వెంకటి మెమోరియల్ ట్రస్ట్ కోఆర్డినేటర్‌గా, తాడిచర్ల గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టి యువతకి ఆదర్శంగా నిలిచాడని ఆయన సేవలు కొనియాడారు. భవిష్యత్తులో అయన స్ఫూర్తితో బూడిద దుర్గా వెంకటి మెమోరియల్‌ట్రస్ట్ అధర్వంలో సేవ కార్యక్రమాలు ముందుకు తీసుకవెళ్లాలని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, నియోజకవర్గం ఇంచార్జి వేల్పుల సురేష్, కేవీపీఎస్ నాయకులు మంథని లింగయ్య, ఏఎమ్మార్ సిబ్బంది, గంగు నాయుడు, బూడిద రాకేష్, ఇందారపు శ్యామ్, రణధీం పాల్గొన్నారు.

భూసారా పరీక్షలు తప్పనిసరి

నవతెలంగాణ-వాజేడు

యాసంగిలో మట్టి (భూసార)పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. బుధవారం జంగాలపల్లి, ప్రగల్లపల్లి గ్రామాలలో 20 మట్టి భూసార శాంపిల్స్‌ను తీశారు. రైతులు వారి భూమి మట్టి పరీక్ష కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని, 500 గ్రాముల మట్టి శాంపిల్స్‌ను ఏఇవోలకు అందజేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయరంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-టేకుమట్ల

ఉపాధ్యాయరంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పర్వతరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బుధవారం టేకుమట్ల ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేజీబీవీ సమస్యలను పరిష్కరించి సమ్మె కాలంలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు వేతనాలు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ డీఏలు విడుదల చేసి వచ్చే మార్చి నెలలోగా పిఆర్సి, 317 జీవో ప్రకారం బదిలీ పొందిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంఎస్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు విటల్, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేష్, మండల బాధ్యులు అంకుష్ గణేష్ జలీల్ వింధ్యరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు అవగాహన సదస్సు

ఎస్సై సందీప్ కుమార్

నవతెలంగాణ రేగొండ

రోడ్డు భద్రతపై డ్రైవర్లకు బుధవారం రేగొండ ఎస్సై ఎస్ సందీప్ కుమార్ అవగాహన కల్పించారు. రేగొండ పోలీసుశాఖ ద్వారా 10 మంది డ్రైవర్లకు లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత కు మంచి మార్గాలలో నడవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. హెల్మెట్ తప్పకుండా ధరించాలని, అతివేగంతో వాహనం నడపరాదని పలు సూచనలు చేశారు. యువత కష్టపడి భవిష్యత్‌లో రాణించాలని అన్నారు.

వీఆర్ఏ వారసుల సమస్యలు పరిష్కరించాలి

వీఆర్ఏ వారసుల సంఘం రాష్ట్ర నాయకులు, జేఏసీ జిల్లా చైర్మన్ చెన్నపురి హరీష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వీఆర్ఏ వారసుల సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏ వారసుల సంఘం రాష్ట్ర నాయకులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జేఏసీ చైర్మన్ చేన్నపురి హరీష్ కోరారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వీఆర్ఏ సంఘం ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 20555 వీఆర్ఏ వారసులం ఉన్నామని, తాతలు తండ్రుల నుండి గౌరవ వేతనం వచ్చేదని అన్నారు. వారికి పే స్కేల్ వారసుల ఉద్యోగాలను జీవో 81,85 తీసుకువచ్చి 20వేల55మంది వీఆర్ఏలలో 16,755 మందికి ఉద్యోగాలు కల్పించి మిగిలిన వారికి ఉద్యోగాలు ఇస్తామని



హామీ ఇచ్చిందని అన్నారు. పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖామంత్రితో రెవెన్యూ అధికారులతో చర్చించి సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చూస్తామని హామీ ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పే స్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు 80 రోజుల పాటు చారిత్రాత్మకమైన మెరుపు సమ్మె చేయటంతో ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. వీఆర్ఏ జెఏసి నాయకులతో చర్చలు జరిపి జీవో 81,85ను విడుదల చేసిందన్నారు. దాని ప్రకారం మొత్తం 20,583 మందిలో డిగ్రీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్ గా, ఇంటర్మీడియట్ నదివిన వారికి రికార్డ్ అసిస్టెంట్లుగా, పదో తరగతి చదివిన వారికి ఆఫీసు సబార్డినేటర్స్ రెవిన్యూతో పాటు మున్సిపల్ పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖలో సర్దుబాలు చేసిందని అన్నారు. మిగిలిన 3,797 మంది 61 సంవత్స రాలు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి నేటివరకు ఇవ్వలేదన్నారు. 18 నెలలుగా ఉద్యోగం కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ ఉద్యోగ సంఘాల చుట్టూ ఎమ్మెల్యే,ఎంపీలు,మంత్రులు ముఖ్యమంత్రి చుట్టూ తిరిగి పత్రాలు ఇచ్చి దండం పెట్టి దరఖాస్తులు ఇచ్చినా స్పందన కనిపించలేదన్నారు. వీఆర్ఏ వారసులకు తక్షణమే ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వీఆర్ఏ జేఏసీ వైస్ చైర్మన్ గడ్డం రమేష్,జనరల్ సెక్రెటరీ భూతం రాజు ,మధు,రమేష్,సతీష్,బోగి రాజు కుమార్, కర్ణ, మేనక, తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే బస్ సర్వీస్ నడిపించాలి

సీపీఐ(ఎం) నాయకులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ - ములుగు

35 సంవత్సరాల నుండి వరంగల్ టు డిపో నుండి నడిపిస్తున్న అంకన్నగూడెం నైట్ అవుట్ బస్ సర్వీసును అధికారులు పరకాల డిపోకు మార్చడం వల్ల ఏజెన్సీలోని ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, పాలపద్ధతితోనే బస్సు సర్వీసులు నడపాలని సీపీఐ(ఎం) నాయకులు గుండె బోయిన రవిగౌడ్ కోరారు. రాయినిగూడెం బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ధర్నా కార్యక్రమం చేశారు. అంకన గూడెం బస్ సర్వీసులను పాత పద్ధతిలోనే ఉదయం 9 గంటల బస్సు ను హనుమకొండ వరకు నడిపించాలన్నారు. పరకాల డిపో కు అంకన్నగూడెం నైట్ హాల్ట్ బస్సు మార్చడంతో వరంగల్ హన్మకొండకు వెళ్లే వారు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రజల మనోభావాలకు



అనుగుణంగా టు డిపో బస్సు సర్వీసును నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు,మడిపోజు స్వామి,గిరిజన సంఘంజిల్లా నాయకులు తవిటి నారాయణ, రైతు సంఘం నాయకులు బిక్కినేని రామారావు, సమ్మయ్య, స్వరూప, పాపయ్య, బుగ్గ రమేష్ దగట్ల సుగుణ, నీలా వినోద. సుమలత పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం దిగజారుతున్న కాంగ్రెస్

బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్

నవతెలంగాణ-మహాదేవపూర్

స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుతోందని బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. చిన్న గ్రామం ఎలికేశ్వరంలో 116మందికి ఇండ్లు ఇస్తే మరి అంతకంటే పెద్ద గ్రామాలైన మహాదేవపూర్, కాళేశ్వరం సూరారం, బేగ్లూర్,అంబటిపెల్లి వంటి పెద్ద గ్రామాలలో ఎన్ని ఇండ్లు ఇవ్వాలని అన్నారు. మొదటి విడతలో మంథని నియోజకవర్గంలోని పది మండలాలకు కలిపి 3500 ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి 3500 ఇండ్లను 10 మండలాల్లో లిస్టులో వచ్చిన అందరికీ ఏ రకంగా ఇస్తారని అన్నారు. రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను తప్పుదారి పట్టించడం తగదన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ ఇస్తున్న ఇండ్లకు ఇందిరమ్మ పేర్లు పెడితే సహించేది లేదు అన్నారు. ప్రభుత్వం పద్ధతి మార్చుకొని సరైన విధంగా వ్యవహరించాలని అన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ మహదేవపూర్

రేగొండ గ్రామానికి చెందిన సురేందర్ తన సెల్‌ఫోనును కాలేశ్వరం గుడి ప్రాంగణంలో పోగొట్టుకున్నాడు. కాళేశ్వరం పోలిస్‌స్టేషన్‌లో వచ్చి ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఫోను ఉన్నట్లు గుర్తించి రికవరీ చేశారు. బుధవారం బాధితుడికి ఎస్ఐ తమాషారెడ్డి, సిబ్బంది ఫోన్‌ను అప్పగించారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

దళితబంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ సీహెచ్ సమ్మయ్య

నవతెలంగాణ-మంగపేట



రెండో విడత దళితబంధు పథకంలో ఎంపికైన లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకో వడాన్ని స్వాగతిస్తున్నామని దళితబంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. రెండో విడత దళితబంధు పథకంకు ఎంపికై గ్రౌండింగ్ అయి అకౌంట్‌లో ఉన్న డబ్బులను, వివిధ జిల్లా కలెక్టర్ల ఖాతాలలో ఉన్న డబ్బులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేలా ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. 13 నెలలుగా దళిత బంధు సాధన సమితి ద్వారా ప్రభుత్వానికి సమస్య తీవ్రతను తెలియజేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పోరాటాల ఫలితంగానే సమస్య పరిష్కార ప్రక్రియను ప్రారం భించిందని తెలిపారు. లబ్ధిదారులకు పట్ల సానుకూల నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర బృందం, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి మండలిని కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని అన్నారు. తమ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యం

టిజిఎన్పీడీసీఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్

నవతెలంగాణ - ములుగు

రానున్న వేసవిలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేయాలని టిజిఎన్పీడీసీఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్ తెలిపారు. ములుగు డివిజన్ ఆఫీసులో బుధవారం భూపాలపల్లి, ములుగు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. కా



ర్యాచరణ ప్రణాళిక మేరకు సకాలంలో పనులు పూర్తి చేయించాలన్నారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ములుగు, భూపాలపల్లి అధికారులు ఎస్ ఈ భూపాలపల్లి మల్హార్ నాయక్, డిఈ ములుగు నాగేశ్వరావు, డిఈ ఎంఆర్టి సదనందం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అసమర్థతతో వ్యవసాయ యాంత్రీకరణ పథకం వెనక్కి

రైతులు నోచుకోని రూ.30 కోట్ల సబ్సిడీ

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

అసమర్థ ప్రజాప్రతినిధి వల్ల నియోజకవర్గానికి మంజూరైన రూ.75 కోట్ల వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టు వెనక్కి వెళ్లిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.



బుధవారం విలేకరులలో పెద్ది మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గ రైతులకు 50 శాతం సబ్సిడీ కింద వ్యవసాయ యాంత్రీకరణ పథకం మంజూరు తీసుకరాగా కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రూ.75 కోట్ల ప్రాజెక్టులో రూ.15 కోట్ల విలువజేసే వ్యవసాయ యాంత్రీకరణలను రైతులకు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మిగతా రూ.60 కోట్లు వెనక్కి వెళ్లాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు వెనక్కి వెళ్లకుండా సకాలంలో రైతులకు వివిధ రకాలైన వ్యవసాయ పరికరాలు అందజేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యేను కోరామని అయినా పట్టించుకోకపోవడం వల్ల ఇట్టి నిధులు కాస్తా రద్దు అయ్యాయన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా నర్సంపేటకు పైలెట్ ప్రాజెక్టును తీసుకొచ్చి 51 వేల మంది రైతులకు రూ.75 కోట్ల విలువజేసే 161రకాల ఎంఎన్‌సీ గుర్తించిన యాంత్రీకరణ పరికరాలను అందించేందుకు మంజూరు తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఈ మేరకు రూ.60 కోట్లకు టెండర్‌లు పిలిచారని వాటిని ఖర్చు చేసి రైతులకు వ్యవసాయ పరికరాలను అందజేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం వల్ల రైతులకు యాంత్రీకరణ పరికరాలు దక్కకుండా పోయాయని విమర్శించారు. ఇదే నిధులను ఇప్పటి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించిందన్నారు. నాడు ఈ పథకం విధి విధానాలను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు నేడు రాష్ట్ర వ్యాప్తంగా అదే విధానాన్ని అవలంభిస్తున్నారని తెలిపారు.ఇక్కడి ప్రజాప్రతినిధికి ప్రజలు ఓట్లేసిన పాపానికి వేలాది మంది రైతులు రూ.60 కోట్ల విలువజేసే యాంత్రీకరణ పరికరాలు, రూ.30 కోట్ల సబ్సిడీని చేజార్చుకోవాల్సి వచ్చిందని పెద్ది వాపోయారు.




విద్యార్థులు నిర్ధిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి

కాంప్లెక్స్ హెచ్‌ఎం రంగారావు

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం యం.రంగారావు అన్నారు. మండలంలోని అప్పల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఎస్జీటీ ఉపాధ్యాయులు ఆకుల శోభారాణి అందించిన స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ద్యార్థులు చదువుతోపాటు స్వీయ క్రమశిక్షణ పాటించాలన్నారు. పదవ తరగతి పరీక్షల షెడ్యూలు విడుదలైనందున విద్యార్థులు ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని, వంద శాతం ఫలితాలను సాధించిన పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్న అంశాన్ని ప్రజలకు తెలియపరచాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఆకుల శోభారాణి గతంలో విద్యార్థులకు బ్యాగులను అందించారని, స్టడీ మెటీరియల్ అందిస్తూ దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. సొంత ఖర్చులతో విద్యార్థులకు తోడ్పడుతున్న ఉపాధ్యాయురాలు శోభారాణిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, భూలక్ష్మి, దయాకర్, రమేష్, ఆయూబ్ పాల్గొన్నారు.



అధికారుల సమన్వయం గొప్పది

గీసుగొండ తహసీల్దార్ రియాజొద్దీన్

నవతెలంగాణ-గీసుగొండ

రెవెన్యూ, మండల పరిషత్ అధికారుల సమన్వయం చాలా గొప్పదని తహసీల్దార్ రియాజొద్దీన్ మండల అధికారుల ,సిబ్బంది పనితీరును కొనియాడారు.మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ఎన్నికైన కోనయమాకుల గ్రామంలో నాలుగు హామీలను సర్వేను విజయవంతం పూర్తి చేసినందుకు సక్సెస్ మీట్ ను మండల పరిషత్ అవరణంలో మండల పరిషత్, రెవెన్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ రియజొద్దీన్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన కార్యదర్శులను, ఆర్ఐ వారి కింది స్థాయి సిబ్బందిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. అర్ధరాత్రి వరకు విధులు నిర్వహించి నాలుగు హామీలకు సంబంధించి సర్వేను పూర్తి చేసినందుకు అధికార బృందాలకు ధన్యవాదాలు తెలిపారు. రాత్రి వేళలో సర్వే నిర్వహిస్తున్నపుడు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యాత్రంగం సహకరించిందని అన్నారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ వారు పడ్డ కష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణవేణి, సీఐ మహేందర్, సూపరెంటెంట్ కమలాకర్ మండల అన్ని శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు చూపు వస్తుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ నగరానికి చెందిన నెగ్గుల సాంబయ్య (70) గుండెపోటుతో మరణించగా సమాజ హితం కోరి ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు.దీనితో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల నేత్ర సేకరణ టెక్నీషియన్ ప్రదీప్ ద్వారా సాంబయ్య నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ వ్యక్తి మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అందులకు చూపు రావడంతో పాటు నేత్ర వైద్య విద్యకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. నేత్ర అవయవదానం చేయదలచిన వారు వివరాలకు 879054 8706, 99080 88011గల నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సాంబయ్య కుటుంబ సభ్యులు రాజేశ్వరి, శ్రీనివాస్, సతీష్, సురేందర్, రమాదేవి అసోసియేషన్ రాష్ట్ర సలహాదారు రవీందర్ పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటాం

నవతెలంగాణ-రాయపర్తి



ఎస్సారెస్పీ కెనాల్ కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకుంటామని వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కెనాల్ కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న కొలనుపల్లి బాధిత రైతులకు ప్రైజ్ మనీ ఇవ్వడానికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. పంట సాగునీరుకు జలాలు రావాలంటే కెనాల్ కాలువ నిర్మాణం తప్పనిసరి అని తెలిపారు. భూములను కోల్పోతున్న సదరు రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. రైతుల అభీష్టం మేరకే ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిటీ శ్రీనాథ్, ఆర్ఐ చంద్రమోహన్, ఏఆర్ఐ సంధ్యారాణి, సర్వేయర్ వీరస్వామి, ఎస్సారెస్పీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.80లక్షలు నీళ్ల పాలేనా..?





-అడ్డదిడ్డంగా కల్వర్టు నిర్మాణ పనులు
-ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్
-పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని జమాల్ పురం శివారు డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద బొందివాగుపై నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణపు పనులు అడ్డదిడ్డంగా నిర్మిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రూ.80లక్షలు నిధులు కల్వర్టుకు, రెండు వైపులా 100మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరీ కాగా... ప్రస్తుతం కాంట్రాక్టర్ నిర్వహించే పనులు నాణ్యతతో లేకపోవడంతో కొద్ది రోజులకే కల్వర్టు కూలిపోయే ప్రమాదముందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పక్కనుంచి వాహనదారులు వెళ్లేందుకు వేసిన డైవర్షన్ రోడ్డు సైతం గట్టిగా రోలింగ్ చేయకపోవడంతో భారీ వాహనాలు ఇప్పటికీ పలు మార్లు రోడ్డుపై దిగబడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నాడని, కల్వర్టుకు వేసిన పైపుల కింద లూస్ మట్టి తీసి ఇసుక, 20ఎంఎం కంకర కలిపి ప్రోలింగ్ వేయాల్సి ఉంది. అంతేకాక నిర్మాణపు పనులకు గోదావరి ఇసుక వాడాల్సి ఉండగా ఎక్కువ శాతం డస్ట్ వాడుతున్నాడని వాపోతున్నారు. ఒక్కో పైపుకు వేయాల్సిన జాయింట్‌లు సైతం కరెక్టుగా వేయలేదని, పైపులు వేసిన తర్వాత కనీసం వారం రోజులు వాటర్‌తో క్యూరింగ్ చేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ వెంటవెంటనే పనులు నిర్వహించాడని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువశాతం 40ఎంఎం కంకర వాడాల్సి ఉండగా 60ఎంఎం, 80ఎంఎం కంకర వాడుతున్నాడని, దీంతో కల్వర్టు తొందరగా పాడయ్యే ప్రమాదముందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ఏమి పట్టనట్టుగా పనులను స్పీడ్‌గా చేస్తున్నారని, కల్వర్టు నిర్మాణం పనులు ఇలా చేస్తే అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరుకుంటుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పనులు జరిగే చోట సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరుతున్నారు. అంతేకాక క్వాలిటీ కంట్రోలర్, ఈఎస్‌సీ ఆఫీసర్లు పనుల నాణ్యతను చూసిన తర్వాతనే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ రత్నశేఖర్‌ను ఈ విషయమై వివరణ కోరగా ఇప్పటి వరకు 40శాతం పనులు పూర్తయినట్లు, ఇంకా బిల్లు చేయలేదని, పనులకు టాక్స్ పర్మిట్ సీజన్ అప్రూవల్ రాలేదని కాంట్రాక్టర్‌ను పనులు చేయవద్దని చెప్పినట్లు తెలిపారు.

ఉపాధి హామీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నల్ల బ్యాడ్జీలతో నిరసన
వేతనాలు చెల్లించాలని ఎంపీడీవోకి వినతిపత్రం

నవతెలంగాణ-ఖానాపురం

నిరుపేద కూలీలకు వంద రోజులు పని కల్పించడంతో పాటు చేసిన కూలి పనులకు రూపాయలు అందించే వరకు అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బందికి సమయానికి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న వైనం ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తలెత్తింది. గడిచిన మూడు మాసాల నుండి వేతనాలు సిబ్బందికి అందకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలిపారు. అనంతరం వారి సమస్యలను వివరిస్తూ ఎంపీడీవో సునీల్ రాజుకు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నెలసరి వేతనాలు సమయానికి అందక కుటుంబ పోషణ భారంగా మారడంతో పాటు ఆర్థికంగా కంగిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది అప్పుల ఊబిలో కూరుకపోక ముందే రావలసిన పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో రైతు ఆత్మీయ భరోస పథకాన్ని అహర్నిశలు కష్టించి సకాలంలో పూర్తి చేశామని అన్నారు.ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సమయపాలన లేకుండా పనిచేసి సకాలంలో పనులు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,



పంచాయతీరాజ్ శాఖ మంత్రి సహకారంతో పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఉన్నత అధికారులకు ఆదేశించినప్పటికీ.. సంబంధిత అధికారులు వేతనాలు పెండింగ్లో పెట్టడం బాధాకరమని మనోభావం వ్యక్తం చేశారు. చెల్లించని వేతనాలను.. చెల్లించినట్లుగా చూపించి వచ్చిన నిధులను ఆర్థిక శాఖ తిరిగి తీసుకోవడం పట్ల అధికారులు సిబ్బందిపై నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నట్లు తేటతెల్ల మవుతుంది తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసే విధంగా ఎంపీడీవో ద్వారా ప్రభుత్వానికి, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, ఈసీ అరుణ్ కుమార్, టిఏ వీరబాబు,కంప్యూటర్ ఆపరేటర్లు రాందాసు, వీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీశైలం, కిషన్, యాకయ్య లతో పాటు ఆఫీస్ సబార్డినేట్ కళ్యాణి పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం

నవతెలంగాణ-వర్ధన్నపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ పథకాలు పద్మశాలీలకు దక్కాలని, అందుకు తనవంతు కృషి చేస్తానని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితి ప్రాంగణంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దూరి సంజీవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధన్నపేట మండలస్థాయి పద్మశాలీ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా పద్మశాలీ సంఘం మండల కమిటీ, పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితమై అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. రాష్ట్రంలో పద్మశాలీలకు జనాభా దా.మా.షా. ప్రకారం రాజ్యాంగ బద్దమైన పదవులను కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నేడు రాష్ట్రంలో కులాల పైనే రాజకీయాలు నడుస్తున్నాయని, అహంభావాన్ని తగ్గించుకొని జాతి ఐక్యతకు కృషి చేయాలన్నారు. ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉండి పరస్పర సహకారం అందించుకోవాలని ఆత్మభిమానాన్ని చంపుకోవడం కాదు ఆత్మ గౌరవం కోసం కలిసుందామని కోరారు. అందరి సహాయసహకారాలతో వర్ధన్నపేట మండలంలో పద్మశాలీ ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టేందుకు తక్షణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఇటీవలే తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సవరణ బోర్డు సభ్యులుగా నియమితులైన బాసాని చంద్ర ప్రకాష్‌ని నియమించినందుకు సీఎం



రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బాసాని చంద్ర ప్రకాష్‌ని, వర్ధన్నపేట పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాశికంటి రాంచందర్‌లను ఈగ మల్లేశం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సవరణ బోర్డు డైరెక్టర్ బాసాని చంద్ర ప్రకాష్ , రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ దుస్సా శివశంకర్, వరంగల్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు బాల్నే శరత్ బాబు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి, రాష్ట్ర కార్యదర్శులు మార్త సారంగపాణి, వలువదాసు శ్యాం సుందర్, బిట్ల రవి, గాడిపెల్లి రాజేశ్వర్ రావు, కందగట్ల సంజీవ, సిందం లక్ష్మినారాయణ, పద్మశాలి సంఘం నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నెక్కొండ ఆధార్ కేంద్రాల్లో జనం అవస్థలు

సర్వర్ డౌన్ పేరిట, నెట్‌వర్క్ పేరిట ఆలస్యం
గంటలతరబడి నీరీక్షించిన అప్‌డేట్‌కాక వెనుదిగుతున్న జనాలు

నవతెలంగాణ-నెక్కొండ

అన్ని పనులకు ఆధారే ఆధారం చేయడంతో బాధితులు మార్పులు, చేర్పులు చేసుకునేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తలెత్తింది. ఏ ఆధార్ కేంద్రానికెళ్లిన బాధితులకు తిప్పలు తప్పడంలేదు. గంటల, రోజుల తరబడి నిరీక్షించిన, తిరిగిన బాధితులను బాధలు మాత్రం తొలగడం లేదు. నమోదు కేంద్రం నిర్వాహకులు మాత్రం సర్వర్ రావడంలేదని, నెట్‌వర్క్ ఉండడంలేదని సమాధానం తప్పా సమస్యలు పరిష్కారం కావడంలేదని వాపోతున్నారు. నెక్కొండలో పోస్టాఫీసు, తహసీల్దార్ కార్యాలయం, ఓ బ్యాంకులో ఆధార్ కేంద్రాల నిర్వాహణ సాగుతోంది. బాధితులు ఆ మూడు కేంద్రాలను సందర్శించి తమ, తమ పిల్లల ఆధార్ నమోదు, మార్పులు , చేర్పులు కోసం అర్జీ పెట్టుకుంటే రోజులతరబడి నిరీక్షణ తప్పడంలేదని బాధితులు వాపోతున్నారు. పోస్టాఫీసులోని ఆధార్ కేంద్రంలో రోజంతా పనులు వదులుకుని వేచిచూస్తే చివరకు అర్జీ పరిశీలిన వస్తుందనే నమ్మకం పోయిందంటున్నారు. ఆన్‌లైన్ సేవలు సరిగ్గా పనిచేయడంలేదని, సర్వర్ రావడంలేదంటూ నిర్వాహకుడు చెబుతూ వెలుతున్నప్పటికి సంబంధిత పోస్టాఫీసు అధికారిని వాకబు చేయగా సరైన స్పందన లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. చంటి పిల్లలతో తల్లితండ్రులు, స్కూలు విద్యార్థులతో రోజు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఉంటున్నామని,



సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదని చెబుతున్నారు. నిర్వాహకులు సైతం సమస్య ఉందని, గడువు చెప్పకుండానే దాటవేస్తున్నారని, సమస్యను పరిష్కరించే మార్గం చూపడంలేదని, దూరం ప్రాంతాలనుండి రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నామని చెబుతున్నారు. ఇతర మండలాలు, పట్టణాల్లో ఆధార్ కేంద్రాలకు వెళ్లిన బాధితులు సమస్యకు పరిష్కారం చూపుతు న్నారని, నెక్కొండలోని ఆధార్ కేంద్రాల్లో మాత్రం సర్వర్ డౌన్ పేరిట కాలయాపన జరుగుతుందని, చంటి పిల్లలు, విద్యార్థుల ఇబ్బందులు తొలగించేలా, ఆధార్ కేంద్రాల నిర్వాహణ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. నెక్కొండలోని పోస్టాఫీసులో బుధవారం బాధితులు నిరీక్షిస్తుండగా నవతెలంగాణ దృష్టికి వచ్చింది.



కాసం నమశ్శివాయపై కేసు నమోదు చేయాలి

మంత్రి కొండా సురేఖకు వినతి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని అజాం జాహి కార్మిక సంక్షేమ సంఘం భవనాన్ని కబ్జా చేసిన కాసం నమశ్శివాయ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వామపక్ష, కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు సింగారపు బాబు మాట్లాడుతూ అజామ్ జాహి కార్మిక సంక్షేమ సంఘం భవనం కూల్చి కబ్జా చేసిన కాసం నమశ్శివాయ పై చట్టపరమైన చర్యలు తీసుకొని అదే స్థలంలో కార్మిక సంఘం భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నలిగంటి రత్నమాల, జగదీశ్వర్, దయాకర్, కాసిం తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

ఆర్‌ఎస్పి ప్రజాసంఘాల డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణమే సంజయ్ భేషరతుగా తెలంగాణ ప్రజలకు,గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్,జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం కార్యదర్శి మామిళ్ళ చెన్నయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్యం పరుస్తూ పోరాడిన ప్రజాయుద్ధ నౌకగద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు బండి సంజయ్ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : గద్దర్‌పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణమే బండి సంజయ్ భేషరతుగా తెలంగాణ ప్రజలకు గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్ జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం కార్యదర్శి మామిళ్ళ చెన్నయ్య యాదవ్ లు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసి డైరెక్టర్‌గా గొడుగు భిక్షపతి

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్‌గా మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొడుగు భిక్షపతి బుధవారం నియమితులయ్యారు. గతంలో ఈయన అన్నారం షరీఫ్ గ్రామ సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, పిఏసిఎస్ పర్వతగిరి వైస్‌చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా, ప్రస్తుతం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి పనిచేశారు. ఈయన పార్టీకి అందించిన సేవలను గుర్తించి వర్ధన్నపేట, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యేకు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్



నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో మంగళవారం నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌లను తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య చేతుల మీదుగా హైదరాబాదులోని రాష్ట్ర వికలాంగుల ఆఫీసులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గడల రమేష్,జిల్లా నాయకులు బండి చక్రపాణి,గై సతీష్,బత్తిని రాజు,పంతులు ప్రభాకర్, దికొండా సాయిరామ్,శ్రీరామ్ నరేష్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి దూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణంలో భాగంగా దూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి గ్రామానికి చెందిన కీ.శే. కాసు బీరయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు నాగరాజు-శివాణి ఆలయ పునర్నిర్మాణానికి 10,116 పది వేల నుట పదహారు రూపాయలు బుధవారం విరాళంగా అందజేసినట్లు ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

వరంగల్‌లో ఉగ్రవాది కలకలం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో ఉగ్రవాదుల కదలికలు తీవ్రంగా కలకలం రేపుతున్నాయి. వరంగల్ జాన్పిరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. అతన్ని చెన్నై ఎయిర్ పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఈ నెల 25న శ్రీలంకకు వెళుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం కాగా కొంతకాలం నగరంలో శివనగర్ అండర్ బ్రిడ్జి వద్ద జక్రియ బిర్యాని సెంటర్‌ను నడుపుతున్నట్లు తెలుస్తోంది.



సేవాలాల్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-బయ్యారం

లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని లంబాడి కుల సంఘాల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఫిబ్రవరి 15న జరుపుకోవాలని సేవాలాల్ సేన లంబాడీల ఐక్యవేదిక, ఎల్.హెచ్.పి.ఎస్, నంగారాభేరి కుల సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, గత ప్రభుత్వం అధికారికంగా ఎలా జరిపిందో, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిధులు కేటాయించి ఘనంగా జరపాలని లంబాడి సంఘాల తరపున విన్నవించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు ధరావత్ నాగునాయక్, బాణోత్ రాజేష్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ జగన్, లైవ్ మండల అధ్యక్షుడు శ్రీను, సేవాలాల్ సేన మాజీ మండల అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న, సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర నాయకుడు అజ్మీరా సునీల్ నాయక్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి గోపాల్, విద్యార్థి విభాగ నాయకుడు రేవంత్, లంబాడి సంఘ నాయకులు గోపాల్ నాయక్, ప్రసాద్, వెంకటేష్, కోటేష్ పాల్గొన్నారు.



సీఎంఆర్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -కురవి

సీఎంఆర్ చెక్కులను బుధవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కారక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీరభద్రం, కురవి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్‌కుమార్, నారాయణ జిల్లా నాయకులు ఎర్ర నాగేశ్వరరావు, కురవి మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ శరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్‌రావు,ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్ తదితరులు పాల్గొన్నారు.



రజకులపై దాడులను ఖండించాలి

నవతెలంగాణ-తొర్రూరు

రజకులపై అగ్రవర్ణాల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య కోరారు. బుధవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం పాల్వంచ రెవెన్యూ పరిధిలోని శ్రీనివాస కాలనీ గ్రామం పక్కన గల 817/1/2 సర్వే నెంబర్లు పట్ట కలిగి ఉన్న చిటికెన ముసలయ్య భూమిలో నీరు పెట్టేందుకు బుధవారం చేను వద్దకు వెళ్లగా పాల్వంచకు చెందిన సముద్రాల సైదులు, సముద్రాల రామకృష్ణ, కోటిపల్లి సాయిబాబు, ఆయన కుమారులు రమేష్, మహేష్ 45మంది విచక్షణారహితంగా కొట్టి పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దాడి చేసిన వారిని శిక్షించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రజాక వత్తిదారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య పాల్గొన్నారు.



మాజీ మార్కెట్ చైర్మన్‌కు మాజీ ఎమ్మెలే పరామర్శ

నవతెలంగాణ-కురవి

మహబూబాబాద్ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డికి ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారం అయ్యగారిపల్లిలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యస్థితిగతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజునాయక్, అయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,కురవి మేజర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు ఇరుగు వెంకన్న, ఆమెడ మల్లికార్జున్, బుడిగె లక్ష్మయ్య, మోహనచారి, చిట్టెపురెడ్డి వెంకట్‌రెడ్డి, గోళ్లమూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పిట్టల వెంకన్న కుటుంబాన్ని బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరామర్శించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చెన్నబోయిన శ్రీనివాస్, పెరుమాండ్ల కిరణ్ మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి రూ.6,500లు ఆర్థికసాయం అందజేసినట్టు తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, పొట్టకార్ల యాకన్న, సింగారపు రంగన్న, తెప్ప శ్రీకాంత్, అక్కెర బన్ను, యాకన్నా, రమేష్ పాల్గొన్నారు.

రవికుమార్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బానోత్ రవికుమార్ తండ్రి బిచ్యానాయక్ (86) అనారోగ్యంతో మృతి చెందగా రవికుమార్‌ను మాజీ ఎమ్మెల్యేలు బానోత్‌శంకర్ నాయక్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, నాయకులు బుధవారం పరామర్శించారు. బిచ్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంపత్ రావు,నూకల సురేందర్, బోడ కిషన్ నాయక్,నరసింహ నాయక్, రామన్న నాయక్,చిదురు వెంకన్న, ఏదునూరి వెంకన్న, ప్రసన్న రమేష్, రాములు, వల్లేపు శ్రీను, సమ్మయ్య ,పాపయ్య ,మాన్సింగ్ ,రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకు పుస్తకాలు పంపిణీ

సీఐ రవి కుమార్

నవతెలంగాణ-బయ్యారం

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నవోదయ, గురుకుల పోటీ పరీక్షలకు అవసరం అయిన మెటీరియల్స్ బుధవారం సీఐ రవికుమార్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చెరువు ముందు కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శిథిలమై పోతున్న సబ్ సెంటర్ భవనం

పురాతన గదిలో ఏఎన్ఎం వైద్య సేవలు

ప్రతినిత్యం రోగుల అవస్థలు

నవతెలంగాణ-మహబూబాబాద్



పిల్లలు, బాలింతలు, గర్భిణులు, వృద్ధులకు అన్ని వర్గాల ప్రజలకు అండదండగా వైద్య సేవలు అందించడం కోసం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సబ్ సెంటర్ భవనం ప్రారంభించక ముందే శిథిలమైపోతుంది. సుమారు పది లక్షల అంచనా వ్యయంతో 15ఏండ్ల క్రితం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, మానుకోట జిల్లా ఏర్పాటు కాకముందు సబ్ సెంటర్ నిర్వహణ కోసం భవనం నిర్మించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ భవనాన్ని నేటికీ ప్రారంభించలేదు. దీనికి కనీస సౌకర్యాలు లేవు. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అదే గదిలో సబ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఎంతోమంది కలెక్టర్లు, డీఎంఅండ్‌హెచ్‌ఓలు, ముగ్గురు ఎమ్మెల్యేలు మారినా ఈ భవనాన్ని మాత్రం వినియోగంలోకి తీసుకురాలేదు. ఈ భవన ప్రాంగణంలోనే ప్రస్తుతం గ్రామానికి సరఫరా చేసే తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ నిర్మించారు. ఈ భవనాన్ని అత్యంత కట్టుదిట్టంగా నిర్మించినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. నాడు పది లక్షల రూపాయల విలువైన భవనం నేడు రూ.20 లక్షలు రూపాయలకు సమానమైన భవనం చుట్టూ చెత్తాచెదారం పెరిగిపోతుంది. ముండ్ల చెట్లు పెరిగాయి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. తలుపులు శిథిలమై విరిగిపోతున్నాయి. ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అద్దె గదిలో సబ్ సెంటర్ నిర్వహిస్తున్నారు ప్రైవేట్ అద్దె గదిలో కనీస సౌకర్యాలు లేక కూర్చునే వీలులేక టీకాల కోసం చంటి పిల్లలతో వచ్చిన మహిళలు బాలింతలు గర్భిణులు నానా అవస్థలు పడుతున్నారు. ఔషధాలు ఇంజక్షన్లు దాచడానికి సరైన సదుపాయాలు లేక ఆరోగ్య సిబ్బంది అనేక అవస్థలు పడుతున్నారు. కేవలం రెండు మూడు లక్షల రూపాయల ఖర్చు చేస్తే ఈ కొత్త భవనాన్ని వినియోగంలోకి తీసుకోవచ్చని గ్రామస్తులు అంటున్నారు.

సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకోవాలి :

గ్రామ యువత డిమాండ్

బేతలు గ్రామంలో శిథిలమైపోతున్న వైద్య ఆరోగ్యశాఖ భవనానికి సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకుని సబ్ సెంటర్ నిర్వహించాలని గ్రామ యువత షేక్ ఖాదర్‌బాబా, సంతోష్, కృష్ణ, వేణు, కుమార్, వెంకన్న, ఎల్లయ్య, రామయ్య, ఇమ్రాన్, జానీ డిమాండ్ చేశారు. బేతాలు గ్రామం 365 జాతీయ రహదారిపై ఉండడంతో ప్రమాదాలు జరిగినప్పుడు ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడానికి ఇబ్బందిగా ఉంటుందని, భవనాన్ని వినియోగంలోకి తీసుకొని పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరారు.

పెంకు కార్మికుల వేతనాలు పెంచాలని ధర్నా

నవతెలంగాణ-బయ్యారం



పెంకు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో గల పెంకు ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న కార్మికుల గతేడాది వేతన ఒప్పందం డిసెంబర్ 31తో ముగిసిందని, మళ్లీ 2025 వేతన ఒప్పందం జరగాల్సి ఉందని, ఈ వేతన ఒప్పందం కై డిసెంబర్ 13న యూనియన్ తరపున పెంకు పరిశ్రమ యజమానులకు డిమాండ్ నోటీసు అందజేసినట్టు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు వర్తించే సౌకర్యాలు అన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పెంకు పరిశ్రమ యజమానులు స్పందించి వేతన ఒప్పందంపై ముందుకు రావాలని కోరారు. లేని యెడల సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు బి రామ్‌సింగ్, ప్రధాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే మదార్, నాయకులు మూతి రాంబాబు, ఎస్. దుర్గాప్రసాద్, ఎస్. రాంబాబు, భుక్య లింగయ్య, శ్రీరాములు, స్వరూప, వెంకట్ రామ్, బుగ్గ రవి, శివ, శంకర్, దుర్గా, ఆదినారాయణ, లింగయ్య, కొమరయ్య, లక్ష్మీనారాయణ, సత్తిబాబు, సత్యవతి, సంక్రు, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలను నివారించి పంటలను కాపాడాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మోకాళ్ల మురళీకృష్ణ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని ఏజెన్సీలో రైతాంగం సాగు చేస్తున్న మొక్కజొన్న తదితర పంటలు కరెంటు కోతల కారణంగా ఎండిపోతున్నాయని, కరెంటు కోతలను నివారించి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకులు మోకాళ్ల మురళీకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఏజెన్సీ రైతులు కరెంటు కోతలకు నిరసనగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతాంగానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నాయని, లక్ష రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. కరెంటు సక్రమంగా ఇవ్వకపోగా నిరంతరాయ కోతలతో రైతాంగాన్ని ఇబ్బంది పెడుతూ పైకి మాత్రం తాము సక్రమంగానే కరెంటు సరఫరా చేస్తున్నామని బుకాయిస్తున్నారని, విద్యుత్ అధికారులను ఎన్నిసార్లు కలిసిన ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ సరఫరా పై వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి సరిపడా కరెంటు సరఫరా చేస్తామని చెప్పిన మాటలను నమ్మి పంటలు వేసిన రైతులు ఇప్పుడు దారుణంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే కోతలను ఎత్తివేసి సక్రమంగా వ్యవసాయ రంగానికి కరెంటు సరఫరా చేయాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు యాకన్న, ఏఐకేఎంఎస్ మండల సహాయ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, మండల నాయకులు ఆవిరె నారాయణ, మాలోత్ గంగులు, సనప బాబు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌పై బండి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పర్నంది రామయ్య

నవతెలంగాణ-గూడూరు



కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను వెలికి తీసుకోవాలని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య అన్నారు. గూడూరు మండల కేంద్రంలో రామయ్య మాట్లాడుతూ గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమిటి ప్రశ్నించారు. గద్దర్ ఒక నక్సలైట్ అని వ్యాఖ్యానించడం ఏమిటని ప్రశ్నించారు.ఒక రాజకీయ నాయకుడిగా మాట్లాడినవా? లేదా భారతదేశ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా వ్యాఖ్యానించావా స్పష్టం చేయాలన్నారు . పద్మ శ్రీ అవార్డుని భారతదేశానికి సేవ చేసిన కృషిని బట్టి అవార్డు ఇస్తారని, ఒక పార్టీకి అతీతంగా పార్టీ ఇస్తే తీసుకునే అవార్డు కాదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద పోరు తెలంగాణమా అనే పాటతో, తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వ్యక్తిని ఆయన చేసిన పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నా దాని ఫలితమే మీరు కేంద్ర ఉపహోంమంత్రిగా కొనసాగుతున్నారని ఎద్దేవా చేశారు. గద్దర్‌ను విమర్శించే స్థాయి బండి సంజయ్‌కి లేదన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి మండల అధ్యక్షులు చుంచా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గంజాయి నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డా సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల మేరకు ఎలాంటి కిరాణా షాపుల లు ఉండకూడదు అనే నిబంధనను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ తగు సూచనలు చేశారు.జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే ఇలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి మాధవ రావును ఆదేశించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ లను ఆకస్మికంగా అన్‌ఎక్స్పెక్టెడ్‌గా తనిఖీలు చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్లకు డబ్బులు చెల్లించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోతు హరినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే చేసిన ఎన్యూమరేటర్లకు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బానోతు హరినాయక్ అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాత్రి అనక పగలనక రాత్రి 9గంటల వరకు సర్వే చేశారని,ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం పని చేసినా ఇప్పటి వరకు వారికి డబ్బులు చెల్లించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే పూర్తయి సుమారు రెండు నెలలు అయినా నేటి వరకు ఎన్యుమరేటర్స్‌కు ఆ డబ్బులు అందలేదని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మండల బాధ్యులు మేకల కుమార్, రాజశేఖర్, ప్రసాద్, గుగులోతు రాంజీ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన లింగమూర్తి

నవతెలంగాణ-పెద్దవంగర

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్‌లను ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి లింగమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. భూ భారతి చట్టంపై పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని లింగమూర్తి కలిసి, రాష్ట్రంలోని రైతన్నల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ కుష్టు వ్యాధిగ్రస్తులకు అందించిన విశిష్ట సేవలకు ప్రతీ సంవత్సరం జనవరి 30గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తలపెడుతున్న కార్య క్రమాలలో భాగంగా జిల్లాలో జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు, జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాలను నిర్వహిస్తున్నామని లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలోని లెప్రసీ రోగులను ప్రేమతో ఆదరించాలని, భారతదేశం నుండి ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని, తద్వారా మన ఆశయం 'బీట్ లెప్రసీ' నెరవేరుతుందని ఆయన పేర్కొ న్నారు. అందరికీ అవగాహన కల్పిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించాలన్నారు.

మృతుడి కుటుంబానికి 'పెద్ది' పరామర్శ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన కాంపాటి రామనరసమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తొర్రూర్ మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, చింతలపల్లి మాజీ ఎంపీటీసీ ఈనెపల్లి శ్రీనివాస్, గోపాలగిరి గ్రామ అధ్యక్షుడు ధర్మారపు యాకయ్య, యనమల శ్రీనివాస్, దస్తగిరిపాల్గొన్నారు.

వింతవ్యాధితో నాటు కోళ్లు మృత్యువాత

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో వింత వ్యాధితో బుధవారం 25 నాటుకోళ్లు మృత్యువాత పడ్డాయి. బాధితులు వర్ధలు వెంకన్న, మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా నాటు కోళ్ల పెంపకం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. గత రెండు రోజుల నుండి కోళ్ల మృతి చెందుతున్నాయి. ఇప్పటివరకు 25 కోళ్ల మృత్యువాత పడ్డాయి. ఏలాంటి రోగ లక్షణాలు లేకుండా, అంతుచిక్కని వ్యాధితో కోళ్లు అకస్మాత్తుగా చనిపోవడం వల్ల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ కుటుంబాలు పెంచుకుంటున్న నాటు కోళ్ల కూడా మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని కిస్టాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నకిరికంటి వెంకటేష్ నాయనమ్మ నకిరికంటి సాలమ్మ మృతి చెందగా తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మలకు 50కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ తొర్రూర్ రూరల్

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులు పై చర్యలు తీసుకోవాలని గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు యూత్ సభ్యులు పాఠశాల వద్ద ఆందోళ న చేశారు దీంతో పాఠశాల వద్దకు పోలీసులు వచ్చి ఆందోళనకారులను చదరగొట్టి పరిస్థితిని అదుపు చేసి గ్రామస్తులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
11
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

ఎంఎల్‌సి ఎన్నికలకు తేదీల ప్రకటన



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల తేదీలను ప్రక టించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీ అవుతుందని, నామినేషన్లకు ఫిబ్రవరి 10 తుదిగడువుకాగా, స్క్రూట్నీ 11 ఫిబ్రవరి 11న, 13న నామి నేషన్ల ఉప సంహరణ, 27న పోలింగ్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు జరుగనుందన్నారు. ఓట్ల లెక్కింపు 03 మార్చి 2025న, ఎన్నికల ప్రక్రియ 08 మార్చి 2025లోగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. బుధవారం నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) తక్షణమే అమలులోకి వస్తుందని, మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జనగాం జిల్లాలోని పోలీస్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఈ ఆదేశాలను గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జనగాం రిజ్వాన్ బాషా షేక్ వెల్లడించారు.

కమ్యూనిస్టులను అణిచివేసే దురాలోచనలో బీజేపీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేయాలనే దురాలోచన చేస్తున్నదని, ప్రజల పక్షాన నిత్యం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అంతం లేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం సిపిఐ వందేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా హనుమకొండలోని ఏకశిలా పార్కు నుండి సిపిఐ జిల్లా సమితి ఆద్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కాకతీయ హరిత హోటల్ లో పార్టీ వందేళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సభకు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో ఎన్కౌంటర్లు చేస్తూ కమ్యూనిస్టులను అంతం చేయాలని చూస్తున్నదని అది బీజేపీ వల్ల కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి,పంజాల రమేష్. జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, ఉట్కూరి రాములు, నకీర్త ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

టెండర్ షెడ్యూలు ఫారం విక్రయాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల జిడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అంగడి (సంత) కి 2025-2026 సంవత్సరం కు ఈ-టెండర్, సీల్డ్ టెండర్, బహిరంగ వేలం పాట సంబంధించిన షెడ్యూల్ ఫారం 5000రూపాయల కు జీడికల్ కార్యాలయంలో విక్రయాలు ఈనెల 30నుంచి ప్రీబవరి 3వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు పాటలో పాల్గొన్న దలిసిన పొందాలని ఈఓ వంశీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీబవరి 4వ తేదీ న జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.షెడ్యూల్ పొందిన పాటదారులు టెండర్ లో పాల్గొన్నెందుకు ధరావత్తు మూడు లక్షల రూపాయల కార్యనిర్వహణాధికారి శ్రీ శ్రీ రామచంద్రస్వామి దేవాలయం పేరు మీద డిడి తీయాలన్నారు.గత ఏడాది పాట 13,11,111రూపాయల పైన ఉంటుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బ్యాక్ లి షెడ్యూల్ ఫారం ,డిడి ని జతగా పెట్టి వేయాలన్నారు.

సేవలాల్ మహారాజ్ జయంతిన సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

లంబాడా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సెలవు దినం ప్రకటించాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో నేతావత్ శ్రీనివాస్, నాయక్ బానోతు, గోవింద నాయక్, అఖిల్ నాయక్, సురేష్ నాయక్, నరసింహ నాయక్ వెంకన్న నాయక్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



యాకయ్య కుటుంబానికి కోదండ రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన నిమ్మల యాకయ్య అప్పుల బాధ భరించలేక ఇటీవలే మతి చెందడంతో బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో కలిసి రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ సమితి చైర్మన్ కోదండ రెడ్డి బుధవారం యాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాకయ్య భార్యతో కలిసి ఇంటిముందు కూర్చుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కోదండ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిలు మాట్లాడుతూ అప్పులకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని తెలిపారు. యాకయ్య మృతి బాధాకరమన్నారు. యాకయ్య కుటుంబానికి ప్రభుత్వం నుండి అందే సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. అప్పుల విషయంలో క్షణిక ఆవేశాలతో విలువైన ప్రాణాలను గాలిలో కలిపి కుటుంబాలను వీధిపాలు చేయరాదని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూ చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని, రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు కషి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో పలువురిని పలకరించి బాగోగులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భూభారతి చట్టం రూపకర్త భూమి సునీల్ కుమార్, రైతు కమిషన్ సభ్యులు విజయ, చెవిటి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భూమండ్ల దండయ్య, నాయకులు గడ్డి రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థ పదార్థాల దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

కేయూ సెకండ్ గెట్ ఎదురుగా ఉన్న హోటల్స్ నుండే దుర్వాసన

హోటల్స్ కు పార్కింగ్ లేకపోవడంతో రోడ్లపై వాహనాలు

ట్రాఫిక్ వలన ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వ్యర్థ పదార్థాలు పేరుకుపోయిన దుర్వాసనతో రోగాల పాలవుతున్న నగరవాసులు కాకతీయ యూనివర్సిటీ 2 గేట్ ఎదురుగా ఉన్న హోటల్స్ ఉండే ఈ దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ వ్యర్థ పదార్థాలు మురికికాలువల కాలనీలోకి చేరి దోమలతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. అయినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకో వడం లేదు. కరీంనగర్ హనుమకొండ హైవే రోడ్డులో నిత్యం వందలాది వెహికల్స్ వెళుతుంటాయి. హెూటల్ రోడ్డు పక్కన ఉండడం ఆ హెూటల్కు పార్కింగ్ లేకపోవడం వల్ల రోడ్డుపైన వెహికల్ పెట్టడం వల్లన నిత్యం విజయ గణపతి నగర కాలనీవాసులు, అదేవిధంగా గోపాల్పూర్ నుండి పోయే వారు నిత్యం ఇక్కడ నుండే వెళ్తుంటారు వాహనాలు రోడ్డుపై పెట్టడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు.ట్రాఫిక్‌వారి కూడా ఎన్నోసార్లు నగరవాసులు విన్నవించినా హోటల్ యాజమాన్యం పట్టించుకోక పోవడంతో యధావిధిగా మళ్లీ ట్రాఫిక్ జామ్ ఉంటుంది. ఆ హోటల్‌కుపర్మిషన్ లేదని మున్సిపల్ అధికారులకు స్థానికులు వినతి పత్రం ఇచ్చారు.

మధ్యాహ్నం సాయంత్రం వేళలో ట్రాఫిక్ సమస్యతో సతమత అవుతున్న ప్రజలు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి మున్సిపాలిటీ అధికారులు హెూటల్ పై చర్యలు తీసుకోవాలని లేని యెడల కమిషనర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి సిద్ధమని కాలనీవాసులు తెలిపారు.

ఆర్ఎస్పి ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-హసన్ పర్తి

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను హసన్ పర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం హసన్ పర్తి మండలం దేవన్నపేట టోల్ గేట్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు.వివిధ కార్యక్రమాలలో పాల్గొనుటకు హన్మకొండకు వస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు నాయకులు పూల బోకే అందించి,శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్,బిఆర్ఎస్ నాయకులు నద్దునూరి నాగరాజు, పోలేపల్లి మైకేల్,నమిండ్ల రవీందర్,చాతల్ల వేణు గోపాల్ ,చిర్ర సుమన్,మట్టెడ అనిల్,అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట



లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట తరపున లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా జీఎస్టీ కో-ఆర్డినేటర్ లయన్ రమణారెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి పూర్వ జిల్లా రీజియన్ చైర్మన్ ఇదులకంటి ప్రతాప్‌రెడ్డి, పూర్వ జోనల్ చైర్మన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, పడమటి కేశ్వాపూర్ , కట్కూర్ పాఠశాల లోని 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, అల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు.

గొప్పవారిని స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఐనవోలు



మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో తాలుక స్థాయి యువజన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అత్తిథులుగా ఎస్సై పి.శ్రీనివాస్, ఎంఈఓ పి.ఆనంద్ హాజరై యువజన క్రీడ ఉత్సవాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. వాలీబాల్ పురుషుల విభాగంలో పున్నేలు గ్రామానికి మొదటి, రెండో బహుమతి ఐనవోలు ఎం జె పి కి రావడం జరిగింది. అదేవిధంగా కబడ్డీ మహిళా విభాగంలో భాగంగా అయిన వాళ్ళు కస్తూర్బా కళాశాల విద్యార్థులకు మొదటి బహుమతి రాగా రెండో బహుమతి ఐనవోలు మహిళా సంఘాలకు రావడం జరిగింది. రన్నింగ్, షటిల్ సింగిల్‌లో ఎంజెపికి అయినవోలు విద్యార్థికి రావడం జరిగింది. అనంతరం యువతను ఉద్దేశించి ఎస్ఐ పి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడతాయని యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించిన వ్యక్తులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఐనవోలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ సునీత, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సతీష్, యువజన నాయకులు కొత్తూరు సునీల్, చిన్న పెళ్లి రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఫిబ్రవరి 7న జరిగే 'చలో హైదరాబాద్' కార్యక్రమం విజయవంతం కొరకు నేడు హసన్ పర్తి మండలం కేంద్రం లో ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు , ప్రజా సంఘాలు, కుల సంఘాలు,డప్పు కళాకారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు పుట్ట రవి మాదిగ తెలిపారు.